# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 06, ఆగస్టు 2026 | 16 పేజీలు





16వ పేజీలో...

## భూ సమస్యలు వంద శాతం పరిష్కారం

సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూ రీసర్వే

ప్రతీ రైతుకు హద్దులు పెట్టి మ్యాప్ అందిస్తాం

సర్వేకు ప్రతీ రైతు తప్పకుండా రావాల్సిందే



వరద కోతకు చెక్.. రిటైనింగ్ వాల్ నిర్మాణం

నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

పుష్కరాల నాటికి ట్రాఫిక్ కష్టాలకు ముగింపు

దేశ విదేశాల భక్తులకు మరింత సౌకర్యం

గత ప్రభుత్వంలో నత్తనడక.. ఇప్పుడు వేగవంతం

ఏపీ-ఛత్తీస్‌గఢ్-ఒడిశా ప్రయాణాలకు ఊరట

రామాలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

## నెలాఖరులోగా రెండో వంతెనపై రాకపోకలు

# పునరుద్ధరణ

**భద్రాచలం, ఆగస్టు 5(ప్రభాతవార్త) :** భద్రాచలం గోదావరిపై నిర్మించిన రెండో వంతెనపై ఈ నెలాఖరులోగా రాకపోకలను పునరుద్ధరిస్తామని తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, చేనేతజౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గత వరదల్లో దెబ్బతిన్న అప్రోచ్ రోడ్డు వద్ద జరుగుతున్న పునర్నిర్మాణ పనులను బుధవారం పరిశీలించిన ఆయన, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మంత్రి మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి దేశ విదేశాల నుంచి ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారని, ముఖ్యంగా పుష్కరాలు, శ్రీరామనవమి కల్యాణ మహోత్సవాల వంటి సందర్భాల్లో లక్షలాది మంది భక్తులు తరలివస్తారని అన్నారు. ఒకే వంతెనపై ట్రాఫిక్ భారాన్ని తగ్గించేందుకు రెండో వంతెన నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు.

2015 గోదావరి పుష్కరాల సందర్భంగా ఏర్పడిన తీవ్ర ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని అమరావతి-జగదల్పూర్ జాతీయ రహదారిలో భాగంగా భద్రాచలం వద్ద రెండో వంతెన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పనులు నత్తనడకన సాగాయని, తమ ప్రభుత్వం

2వ పేజీలో...




2వ పేజీలో...

## నూతన జీఎం ఎదుట సమస్యల ఏకరువు

కొత్తగూడెం, ప్రభాతవార్త

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో నూతన జనరల్ మేనేజర్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఏరియాలో నెలకొన్న పలు సమస్యలు, ఆరోపణలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. పంపు ఆపరేటర్ ప్రమోషన్ వ్యవహారం, సివిల్ టెండర్ల కేటాయింపులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ వంటి అంశాలపై కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇటీవల పంపు ఆపరేటర్ ప్రమోషన్ ప్రక్రియలో నిబంధనల అమలుపై ప్రశ్నలు తలెత్తాయి. సంబంధిత కుల ధృవీకరణ పత్రాల పరిశీలన లేకుండానే ప్రమోషన్ మంజూరు చేశారనే ఆరోపణలు వినిపించాయి. ఈ అంశం వెలుగులోకి రావడంతో అధికారులు పొరపాటును గుర్తించి సవరణ చర్యలు

పంపు ఆపరేటర్ ప్రమోషన్ వివాదం నుంచి టెండర్ల వరకు..

కొత్తగూడెం ఏరియాలో అక్రమాలపై కార్మికుల్లో చర్చ

## మధిర యూనియన్ బ్యాంకులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్




2వ పేజీలో...

కాలిపోయిన విద్యుత్ ఉపకరణాలు, కంప్యూటర్లు

రూ. 30 లక్షల నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడి

**మధిర, ఆగస్టు 5 ప్రభాతవార్త :** మధిర పట్టణంలో ఉన్న యూనియన్ బ్యాంక్‌లో బుధవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి సుమారు 30 లక్షల మేర నష్టం వాటిల్లింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. యూనియన్ బ్యాంకు లో ముందుభాగాన విద్యుత్ ఉపకరణాల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ జరిగి పొగలు వెలువడుతున్న విషయాన్ని బుధవారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

## 331కేజీల గంజాయి పట్టివేత

ముగ్గురు నిందితుల రిమాండ్ మరో 8మంది పరారి..

గంజాయి విలువ సుమారు రూ. 1కోటి 65లక్షల 50వేలుగా అంచనా..

నిందితులనుండి రెండు వాహనాలు, రెండు సెల్ ఫోన్స్, మోటార్ సైకిల్, నగదు 10వేలు స్వాధీనం

కూసుమంచి పోలీస్, ఈగల్ టీమ్ సంయుక్తంగా ఆపరేషన్

2వ పేజీలో...



2వ పేజీలో...

## కొణిజర్ల మండలంలో.. బరితెగించిన సిండికేట్ దందా....?

కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ.?

జోరుగా అక్రమ మద్యం వ్యాపారం...

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు..?

కొణిజర్ల, ప్రభాతవార్త

కొనిజర్ల మండల కేంద్రంలో వైన్ షాపుల

## మధిర యూనియన్ బ్యాంకులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

మొదటి పేజీ తరువాయి..

సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ ఎస్సై కిషోర్ అగ్నిమాపక శాఖ అధికారి బాలకృష్ణ సమాచారం అందించడంతో సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకున్న ఆయన బ్యాంక్ అధికారులకు సమాచారం అందించి ప్రమాదాన్ని నిలువరించే చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో బ్యాంకులో ఉన్న విద్యుత్ ఉపకరణాలు ఏసీలు కంప్యూటర్లు ఇతర టెక్నికల్ ఉపకరణాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయాయి. అలాగే వివిధ చాంబర్లలో ఉన్న స్టేషనరీ ఇతర ఫైలు కాలిపోయాయి. వీటి విలువ సుమారు రూ 30 లక్షలు ఉంటుందని ఆయన వెల్లడించారు. విద్యుత్పాతం వలన బ్యాంకులో లాకర్లలో ఉన్న వస్తువులు ఇతర విలువైన ఆభరణాలకు సంబంధించి ఎటువంటి నష్టం వాటిల్లలేదని బ్యాంకు మేనేజర్ నవీన్ వెల్లడించారు. ఈ ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలననే జరిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు ఫైర్ ఆఫీసర్ బాలకృష్ణ తెలిపారు. సంఘటనకు సంబంధించి మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

## కొణిజర్ల మండలంలో.. బరితెగించిన సిండికేట్ దందా....?

మొదటి పేజీ తరువాయి..

యజమానులు.. బెల్ట్ షాపులతో కుమ్మక్కై ... బిల్లుల లెక్క పత్రం లేకుండా ఎమ్మార్పీ ధరలకు మించి మద్యాన్ని అమ్ముతూ బరితెగించి సిండికేట్ దందా సాగిస్తున్న అక్రమ వ్యాపార దోపిడి వ్యవహారాన్ని బుధవారం నాడు వార్త దిన పత్రికలో కథనాన్ని ప్రచురించి బట్టబయలు చేసిన సంగతి విధితమే.. ఇట్టి వార్త కథనానికి స్పందించి చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత ఎక్సైజ్ శాఖ.. అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తు న్నట్లు ,సిండికేట్ అవినీతి సామ్రాజ్యానం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అవినీతి దందాతో చేతులు కలిపారా అన్న అనుమానం రాక మానదు .మండల పరిధిలో లైసెన్సు కలిగిన నాలుగు వైన్ షాపుల యజమానులు బెల్ట్ షాపులతో కుమ్మక్కై ... ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు నడుపుతూ నచ్చిన రేట్ కి అమ్ముతూ... మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారు. అదికాక ఒక్కో బెల్ట్ షాపు బార్ షాపులను మించి సెట్టింగులు వేసి నిర్వహిస్తున్నారు . ఇంత జరుగుతున్నా.. సంబంధిత అధికారులు పర్యవేక్షణ ఏమాత్రం ఉందో వాటిని చూస్తే ఇట్టే అర్థం చేసుకోవచ్చు.. వాస్తవాన్ని పరిశీలిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం బెల్ట్ షాపుల ద్వారా సిండికేట్ మద్యం అమ్మకాలకు నిషేధం విధించి, అట్టి వాటికి ఎవరైనా సహకరించి మద్యం సరఫరా చేస్తే అట్టి వారి షాపుల లైసెన్స్ రద్దు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.. కానీ నెలలు తరబడి కొనిజర్ల మండలంలో అడ్డు అదుపు లేకుండా వైన్ షాపుల ముసుగులో బెల్ట్ షాపులతో కుమ్మక్కై అడ్డగోలు దోపిడికి పాల్పడుతున్నారు. ఇట్టి దోపిడీని అరికట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవా ల్సిన ఎక్సైజ్ శాఖ మౌనంవహించడం.. వెనుక అసలు రహస్యం ఏంటనేదే ప్రశ్నకి తోడు అసలు అధికారులే సిండికేట్ దందాకు బాహాటంగా రహదారులు వేసి సహకరించడం ద్వారానే మండలంలో ఇంత యదేచ్ఛగా అక్రమ సిండికేట్ మద్యం దందా సాగిస్తున్నారనేది ప్రజల విమర్శ.. ఏది ఏమైనా ఇట్టి వ్యవహారంపై సంబంధిత ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వైన్ షాపుల్లో బిల్లులు లేకుండా విక్రయిస్తున్న మద్యం దందా, బెల్ట్ షాపుల సిండికేట్ దందా దోపిడీ వ్యవహారంపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ద్వారా తనిఖీ చేయించి , అక్రమాలకు పాల్పడ్డ షాపులను గుర్తించి వారి లైసెన్స్ రద్దుచేసి, చట్టపరమైన చర్యలు తీసుకొని, మండల పరిధిలో వైన్ షాపుల్లో ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మేలా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ప్రజలు , మందుబాబులు ముక్తకంఠంత కోరుతున్నారు.

# 33కేజీల గంజాయి పట్టివేత..

**కూసుమంచి, ఆగష్టు 5 (ప్రభాతవార్త )**

కూసుమంచి మండలం ఖమ్మం సూర్యాపేట నేషనల్ హైవే జీలచెరువు సమీపంలో కూసుమంచి పోలీసులు ఈగల్ టీం సంయుక్త ఆపరేషన్ లో భాగంగా మంగళవారం భారీ ఎత్తున నిషేధిత గంజాయిని పట్టుకున్నారు. ఈ ఆపరేషన్ కు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మంగళవారం మధ్యాహ్నం వాహన తనిఖీలలో భాగంగా తనిఖీలు చేపడుతున్న సందర్భంగా హైవే రహదారిపై ఓ బొలెరో వాహనం, ఒక కారు, ఒక మోటార్ సైకిల్ ను ఆపగా వాహనదారులు అనుమానాస్పదంగా వ్యవహరిస్తూ పారిపోయే దుకు ప్రయత్నించగా పోలీసులు వారిని నిలువరించగా ఈ వాహనాల్లో సుమారు 331 కిలోల గంజాయి బయటపడింది. ఈ గంజాయి తరలిస్తున్న వ్యక్తులు వంతల గోపీనాథ్, ఎం నాగరాజు, కిలో లక్ష్మణ్ లను అదుపులోకి తీసుకొని విచారించగా తాము ఒరిస్సా నుండి గంజాయిని తరలిస్తున్నట్లు తెలిపారు అన్నారు. ఈ సందర్భంగా పోలీసులు వారి వద్ద నుండి గంజాయి తరలిస్తున్న వాహనాలను రెండు సెల్ ఫోన్లను పదివేల రూపాయలు నగదు మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు ఒక కోటి 65 లక్షల 50 వేలు ఉంటుందని తెలిపారు. ఇంకా ఈ గంజాయి తరలింపు తో సంబంధం ఉన్న బురిడీ సీతారాం, అలంగి లైసెన్ శివప్ప, మనోజ్ కుమార్, దొండో అలియాస్ రాజు, కుర్ర లోకోన్, మల్లికార్జున్, మన్యం కార్తీక్ కుమార్ పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఈ ఆపరేషన్లో కూసుమంచి పోలీస్ సిబ్బందితోపాటు ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## రేపటి నుంచి ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు

### జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య

**ఖమ్మం, వ్యవసాయ విభాగం ఆగస్టు5, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన "ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ నూతన యాప్ ద్వారా రేపటి (ఆగస్టు 7) నుంచి ఖమ్మం జిల్లాలో ఎరువుల విక్రయాలు నిర్వహించ నున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటివరకు అమలులో ఉన్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ అమలులోకి వస్తోందని, తొలి దశలో ఖమ్మం జిల్లాను ఈ నూతన వ్యవస్థకు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి జిల్లాలోని అన్ని రిటైల్ ఎరువుల దుకాణాల్లో యూరియా, డి.ఎ.పి., పొటాష్‌తో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులను ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ యాప్ ద్వారా పట్టాదారు రైతులు, ఎన్‌డీఎస్ రైతులు, కౌలు రైతులు తమ ఫార్మర్ ఐడీ లేదా ఆధార్ నంబర్ ఆధారంగా ఎరువులను బుక్ చేసుకుని కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. జిల్లాలోని ఏ మండలంలోనైనా రైతులు తమకు అవసరమైన ఎరువులను కొనుగోలు చేసుకునే సౌకర్యం ఈ యాప్ ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపారు.రైతులకు ఎరువుల బుకింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, క్లస్టర్ స్థాయి సిబ్బంది, ఎరువుల డీలర్లు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.ఎరువుల బుకింగ్ లేదా కొనుగోలు సమయంలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి లేదా జిల్లా వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.అలాగే ఇప్పటివరకు అమలులో ఉన్న యూరియా యాప్ టోల్ ఫ్రీ నంబర్ 18001237157 నూతన ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ కు కూడా కొనసాగుతుందని, ఫిర్యాదులు లేదా సాంకేతిక సమస్యలు ఉంటే ఆ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో రాణించాలి

### జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ఖమ్మం ఆగస్టు 05, ప్రభాతవార్త**

విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధి రాజేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానం, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ప్రతి విద్యార్థికి అన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో రాణించాలని అన్నారు. సమయాన్ని వృధా చేయకుండా ఉన్న సమయాన్ని వినియోగించుకుంటూ చదువుతో పాటు క్రీడలలో శ్రద్ధ కనబర్చి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలనే లక్ష్యంతో కృషి చేయాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నెలాఖరులోగా రెండో వంతెనపై రాకపోకలు పునరుద్ధరణ

మొదటి పేజీ తరువాయి..

అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణాన్ని వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.గత వరదల్లో అప్రోచ్ రోడ్డు కోతకు గురికావడంతో ప్రస్తుతం శాశ్వత పరిష్కారంగా బలమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి వరదలు వచ్చినా అప్రోచ్ రోడ్డు దెబ్బతినకుండా పటిష్ఠ చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. ఈ నెలాఖరులోగా అన్ని పనులు పూర్తి చేసి వంతెనపై పూర్తిస్థాయిలో రాకపోకలు ప్రారంభించేలా చర్యలు తీసుకుం టున్నట్లు వెల్లడించారు.వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రెండో వంతెన పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అలాగే రామాలయ అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.రెండో వంతెన అందుబాటులోకి రావడం వల్ల ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు భద్రాచలం మీదుగా ప్రయాణించే వాహనదారులకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సారపాక ఉపసర్పంచ్ కన్నదారి రమేష్, బూర్గంపాడు, భద్రాచలం మండలాల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన జీఎం ఎదుట సమస్యల ఏకరువు

మొదటి పేజీ తరువాయి..

చేపట్టినట్లు సమాచారం. అయితే ఇలాంటి నిర్లక్ష్యం వల్ల అర్హులైన ఉద్యోగులు నష్టపోయారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కిందిస్థాయి సిబ్బందిపైనే చర్యలా?**

ఏజీఎం స్థాయి అధికారుల పర్యవేక్షణలో జరిగిన లోపాలకు బాధ్యత వహించాల్సిన ఉన్నతాధికారులను పక్కనపెట్టి, కిందిస్థాయి సిబ్బందికే నోటీసులు జారీ చేయడం, చర్యలకు ఉపక్రమించడం పట్ల ఉద్యోగ సం ఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. తప్పు చేసిన వారిపై కాకుండా బలహీన వర్గాల ఉద్యోగులపైనే చర్యలు తీసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**టెండర్లు, ఔట్‌సోర్సింగ్‌పై ఆరోపణలు**

సింగరేణి సివిల్ టెండర్ల కేటాయింపులో పారదర్శకత లోపించిందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. కొందరు కాంట్రాక్టర్లకు అనుకూలంగా టెండర్లు కేటాయిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల్లో కూడా అక్రమాలు చోటుచేసు కుం టున్నాయనే ప్రచారం సాగుతోంది. ఒక్కో ఉద్యోగానికి భారీ మొత్తంలో డబ్బులువసూలుచేస్తున్నారనేఆరోపణలుకార్మిక వర్గాల్లో చర్చకు దారితీశాయి.

**నూతన జీఎం ముందున్న సవాల్**

ఏరియాలో ఇటీవల వరుసగా వెలుగులోకి వస్తున్న వివాదాల నేపథ్యంలో నూతన జీఎం సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు అడ్డుకట్ట వేస్తారా? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై హోదాతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటారా? అర్హులైన ఉద్యోగులకు న్యాయం జరుగుతుందా? అనే ప్రశ్నలు కార్మికుల్లో వ్యక్తమవుతున్నాయి. పారదర్శక పరిపాలనతో పాటు ప్రమోషన్లు, టెండర్లు, నియామకాల్లో పూర్తి స్థాయి నిబంధనలు అమలు చేస్తేనే సంస్థపై ఉద్యోగుల్లో విశ్వాసం పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## భద్రాచలంలో పోలీసుల మెరుపు దాడి

### రూ.5.43 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

**భద్రాచలం క్రైమ్, ఆగస్టు 5( ప్రభాతవార్త )**

మత్తు పదార్థాల అక్రమ రవాణాపై భద్రాచలం పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 11 కిలోల గంజాయితో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.5.43 లక్షల విలువైన గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.బుధవారం ఉదయం భద్రాచలం పట్టణ ఎస్ఐ బి. రామకృష్ణ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. అతను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లాకు చెందిన వివేక్ విరాట్ నాగ్ అలియాస్ వివేక్ నాగ్‌గా గుర్తించారు.విచారణలో కలిమేల ప్రాంతానికి చెందిన నితీష్ కుమార్ అనే వ్యక్తి సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించేందుకు గంజాయి తీసుకొచ్చినట్లు నిందితుడు అంగీకరించాడు. ఈ మేరకు భద్రాచలం పట్టణ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగరాజు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, నిల్వ, వినియోగం లేదా వాటికి సహకరించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు

# గోదావరి వరద నష్టపరిహారంతో రైతులను ఆదుకోవాలి

**మణుగూరు మండల**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు05




ఇటీవల ఎగువన కురిసిన భారీ వర్షాలకు గోదావరి నది ఉదృతంగా ప్రవహించడంతో మణుగూరు మండలంలోని పరివాహక ప్రాంతాలైన చిక్కుడు గుంట, రామానుజవరం, తిర్లాపురం, అన్నారం, కమలాపురం, చిన్నరాయిగూడెం గ్రామాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, బాధిత రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ మణుగూరు మండల మాజీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు కుంట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బీఆ ర్ ఎస్ కార్యాలయం లో వారు మాట్లాడారు. ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు రెండు మూడుసార్లు విత్తనాలు వేసి తీవ్రంగా నష్టపోయారని, ఇప్పుడు గోదావరి వరదలు వచ్చి మిగిలిన పంటలను పూర్తిగా ముంచెత్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎకరం పత్తి పంటకు ఇప్పటివరకు రూ. 50,000, వరి పంటకు రూ. 40,000 వరకు పెట్టుబడి ఖర్చు చేశారని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, మణుగూరు మండలంలో నష్టపోయిన పంటలపై తక్షణమే అధికారులు సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు మరలా వేరే పంటలు వేసుకోవడానికి ఆర్థికంగా చేయూతనివ్వాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, ఆవుల నరసింహారావు, ప్రభుదాస్, మోలానా, అక్కి నరసింహారావు, తురక రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పాటను నమ్మినోడు పస్తు లుంటుండు

**ఆటను నమ్మిన వాడు అర్ధాక లి తో ఉన్నాడు**

**ఆటపాటతో అధికారం తో రాజ్యమేలుతున్నారు**

**మాకు ఉద్యోగాలు కల్పించండి అని కళాకారులు**

**భద్రాచలం వరకు పాదయాత్ర**

తల్లాడ ఆగస్టు 5 :ప్రభాతవార్త



పాటను నమ్మినోడు పస్తు లుంటున్నాడు ఆటను నమ్మినోడు ఆకలితో ఉంటున్నాడు ఆటపాటల ద్వారా అధికారంలో ఉన్నవారు రాజమేలుతున్నారు మాకు మూడేళ్ల కావస్తున్న కళాకారులకు ఉద్యోగాలు కల్పించరా అంటూ మండల పరిధిలోని కొడవ టి మెట్టకు చెందిన కళాకారుడు కాంపల్లి వంశీ ఆధ్వర్యంలో రెడ్డిగూడెం నుండి భద్రాచలం రాముల వారి పాదాల వరకు కళాకారులతో పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు గత ప్రభుత్వంలో ఆ పార్టీ వారికే కళాకారుల ఉద్యోగాలు కల్పించాలని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు ఇస్తానని చెప్పి మూడేళ్లు కావస్తున్న నేటి వరకు గుర్తించక పోవడంతో కళాకారుడు అర్ధాక లి తో అలమటిస్తున్నా దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి ఆటను పాటను నమ్ముకున్న కళాకారులకు ఉద్యోగ




అవకాశాలు కల్పించి ఆదుకోవాలని కోరారు ఈ సందర్భంగా పాదయాత్రకు పలువురు కళాకారులు సంఘీభావం ప్రకటించి తల్లాడ పట్టణంలో ఆటపాటల ద్వారా ప్రజల్ని ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మీరెడ్డి గుండేటి వీరారెడ్డి జక్కంపూడి కిషోర్ పైడిపల్లి రవి రాయల రాము వేమిశెట్టి నాగన్న మర్సకట్ల బాబురావు మోదుగు తిరుమల్ రావు పైడిపల్లి జగన్ షేక్ జానీ మియా సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా జక్కంపూడి దుండేటి మాట్లాడుతూ కాంపల్లి వంశీ తన కోసం పాదయాత్ర చేయడం లేదని తోటి కళాకారుల కు కూడా ఉద్యోగాలు కావాలని పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని ప్రభుత్వం కూడా కళాకారులకు గుర్తింపు ఇవ్వడం కోసం కమిటీ వేసిందని గుర్తు చేశారు ఈ సందర్భంగా రోడ్డుపై ఆటపాటలతో రింగ్ రోడ్డు నుండి కొత్తగూడెం రోడ్డు వరకు పాటలు పాడుకుంటూ పయనమయ్యారు ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి గుడిపల్లి పుల్లారావు తాళ్లపల్లి మనోజ్ కుమార్ రావుల గోపి గౌడ్ పాల్గొన్నారు

## నేడు బొల్లోజు అయోధ్య స్థూపావిష్కరణ

మణుగూరు,ప్రభాత వార్త, ఆగస్టు05:



సిపిఐ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ దివంగత బొల్లోజు అయోధ్య ప్రథమ వర్ధంతి సభ, స్మారక స్థూపావిష్కరణ కార్యక్రమాలు గురువారంనిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి బుధవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు పినపాక మండలం బయ్యారం నుండి ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమవుతుందని, ఉదయం 11 గంటలకు రామానుజవరం గ్రామంలో స్మారక స్థూపావిష్కరణ, అనంతరం ప్రథమ వర్ధంతి సభ ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు భోజన విరామం తర్వాత, సాయంత్రం 4 గంటలకు బైక్ ర్యాలీ ద్వారా ప్రజా చైతన్య యాత్ర మణుగూరు చేరుకొని అంబేద్కర్ సెంటర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి), సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావుతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## డాక్టర్ కొమరం లక్ష్మణరావుకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 05:

ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ నుంచి ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావును బుధవారం ఖమ్మంలో ఘనంగా సన్మానించారు. విశ్రాంత వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత అధికారులు మాట్లాడుతూ.. లక్ష్మణరావు చేసిన సామాజిక సేవకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కడం ఎంతో గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రామ మనోహర్, విశ్రాంత అధికారులు భద్రయ్య, సత్యనారాయణ, వెంకటరత్నం నాయుడు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రామకృష్ణ

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 05:



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా జనరల్ సర్జన్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ నియమితులయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాల మేరకు జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్స్ (డీసీహెచ్ఎస్ ) డాక్టర్ రవి బాబు బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేసిన డాక్టర్ రామకృష్ణ, ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో మణుగూరు ఆసుపత్రికి బదిలీపై వచ్చారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధన పాటించాలి

**సిఐ వెంకటేశ్వర రావు**

పినపాక,ప్రభాత వార్త,ఆగస్టు 05.



వాహనలు నడిపే అప్పుడు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు సూచించారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో బుధవారం స్థానిక ఎస్సై సురేష్ తో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలకు పెండింగ్ చలానాలు ఉన్న వెంటనే పూర్తిస్థాయిలో చెల్లించాలని సూచించారు.సరైన ధ్రువపత్రాలు లేకపోయినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.మైనర్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వ రావు**

పినపాక,ప్రభాతవార్త,ఆగస్టు 05



సైబర్ నేరాల బారిన పడకుండా పౌరులు అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి ఉండాలని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు. ఈ సందర్భంగా స్థానిక స్టేషన్లో బుధవారం ఎస్సై సురేష్ తో కలిసి స్థానిక ప్రజలకు సైబర్ నేరాలు బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఎలా ఉండాలో వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాల,చెడు వ్యసనాలకు దగ్గర అవకుండా తల్లి దండ్రులు తమ పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. స్థానిక ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాభావంతో పంట నష్టపోయిన రైతాంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

**ఏ ఐ యు కె ఎస్**

తల్లాడ ఆగస్టు 5: ప్రభాత వార్త

తల్లాడ మండల కేంద్రంలో ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో తల్లాడ తాసిల్దార్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించి. తాసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు మాట్లాడుతూ వర్షాభావంతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకోవాలని. ఎకరానికి 12,000 నష్టపరిహారం ఇవ్వాలని. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్లో వర్షాలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి కొండ వెంకటేశ్వర్లు ఎస్కే జానీ కుమారి పుల్లమ్మ వెంకులు బాబు లాల్మియా శ్రీను పాల్గొన్నారు




## డిగ్రీ అడ్మిషన్లకు స్పెషల్ డ్రైవ్ ద్వారా చివరి అవకాశం

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్**

**భద్రాచలం అర్బన్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):**



డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం 2026 ఆగస్టు 6 నుండి 11 వరకు ప్రత్యేక అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేయని వారు, సీటు రాకపోయిన వారు, సీటు వచ్చినప్పటికీ ఏ కళాశాలలోనూ ప్రవేశం పొందనివారు, అలాగే రిజిస్ట్రేషన్ చేసుకుని వెబ్ ఆప్షన్లు నమోదు చేయని విద్యార్థులు ఈ ప్రత్యేక అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. స్కాలర్‌షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయాలు ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు మాత్రమే వర్తిస్తాయని, అనంతరం నిర్వహించే స్పాట్ అడ్మిషన్లలో చేరే వారికి స్కాలర్‌షిప్ లేదా ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని తెలిపారు. అలాంటి విద్యార్థులు కళాశాల ఫీజును స్వయంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక డ్రైవ్‌లోనే ప్రవేశాలు పొందాలని, అలాగే కళాశాలలో ఏర్పాటు చేసిన దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ ద్వారా ఉచిత సహాయ సేవలను పొందవచ్చని ప్రొఫెసర్ జాన్ మిల్టన్ కోరారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చెయ్యండి

**9న కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ**

**చర్ల, ఆగస్టు5 (ప్రభాతవార్త):**



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగష్టు 9న చర్ల బస్టాండ్ ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న కొమరం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసులు, యువత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారరథం ద్వారా ఆగష్టు 9న జరగనున్న కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. కొమరం భీమ్ చూపిన జల్-జంగల్- జమీన్" పోరాటస్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు ఆదివాసీ సమాజం ఐక్యంగా కదలాలని నాయకులు అన్నారు. ఆదివాసీ హక్కులు ఆత్మగౌరవం సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. చర్ల (నూగురు) మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాస్‌రావు, ఆదివాసీ జేపీసీ నాయకులు వాసం ముసలయ్య, శ్యామల, తరుణ్, తాటి రామకృష్ణ, ఇర్ప ప్రకాష్, పూనెం వరప్రసాద్, కారం నరేష్, కాపుల కృష్ణ, శ్రీకాంత్, కణితి శ్రీను, యాలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోండి

**దుమ్ముగూడెం, ఆగస్టు 5 (ప్రభాతవార్త):**

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శాఖ గ్రంథాలయాన్ని ములకపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియంలోకి మార్చబడినదని దీనిని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి గ్రంథ పాలకుడు వంశీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రంథాలయంలో ప్రతిరోజు పత్రికల విభాగము ప్రతి బుధవారము పుస్తక విభాగమును నిర్వహించుచున్నామని గ్రంథాలయ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇన్చార్జి గ్రంథ పాలకుడు ఉన్నందున పుస్తక విభాగాన్ని ప్రతి బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండారాలని ప్రతి యువకులు గ్రంథాలయాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు.

# తల్లిపాలతోనే నవజాత శిశువులకు సంపూర్ణ ఆరోగ్యం

**-లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను ప్రారంభించిన ఐటీడీఏ పీవో**

**భద్రాచలం, ఆగస్టు 5 (ప్రభాతవార్త):**



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ప్రారంభించారు. ప్రతి నవజాత శిశువుకు తల్లి సొంత పాలు మాత్రమే అందేలా వైద్యులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నెలలు నిండని అనారోగ్య శిశువులకు కూడా తల్లిపాలే ఉత్తమ పోషకాహారమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ.. లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా తల్లులకు అవగాహన, వ్యక్తిగత కౌన్సెలింగ్, సరైన పాలిచ్చే విధానాలపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ యూనిట్ తల్లిశిశు ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఏడీఎంహెచ్‌వో సైదులు, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఎంఓలు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణకు రిటర్నింగ్ అధికారికి బీఆర్ఎస్ నేతల వినతిపత్రం

**సారపాక, ప్రభాతవార్త ఆగస్టు 5:**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఆగస్టు 10లోపు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ,ప్రక్రియను పూర్తి చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించిన నేపథ్యంలో, పినపాక నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. సారపాక, తాళ్లగొమ్మూరు, కోయగూడెం గ్రామపంచాయతీలకు చెందిన పలువురు ఓటర్లు తమ నివాస ప్రాంతానికి సమీపంలో పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉన్నప్పటికీ, దూర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాల్సిన పరిస్థితి ఉందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు సహా సాధారణ ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా, ఆయా ప్రాంతాలకు సమీపంలో ఇప్పటికే ఉన్న పోలింగ్ కేంద్రాల్లోనే బూత్‌లను ఏర్పాటు చేసి, అవసరమైన పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని వారు కోరారు. ఈ మేరకు ఐటిడిఏ పీఓ, పినపాక నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్‌ను కలిసి బీఆర్ఎస్ నాయకులు జలగం జగదీష్, కొనకంచి శ్రీనివాసరావు, తుపాకుల రవి, తిరుపతి ఏసోబు, సోము లక్షీ ్మ, చైతన్య రెడ్డి, చల్లకోటి పూర్ణచంద్రరావు వినతిపత్రం సమర్పించారు.



## వలస గిరిజన ఆవాస గ్రామంలో బ్రిడ్జి స్కూల్ ప్రారంభం

**దుమ్ముగూడెం, ఆగస్టు 5 (ప్రభాతవార్త):**

గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఇండిజినస్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (ఐడిఓ) ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలో చత్తీస్‌గడ్ సరిహద్దు వలస గొత్తి కోయ గ్రామం గడ్డమడుగు గ్రామంలో బుధవారం బ్రిడ్జ్ స్కూల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లాస్య బుచ్చిపూడి రూరల్ హోప్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ప్రారంభించారు. గద్దమడుగు గ్రామంలో చిన్న పిల్లలకు పాఠశాల లేక విద్యకు దూరంగా ఉంటున్నారు. ప్రారంభోత్సవంలో డాక్టర్ రామిరెడ్డి, డాక్టర్ కపిల్ శర్మ, కుంజా రామారావు, గ్రామపంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని పాఠశాలను ప్రారంభించారు. గిరిజన ఆవాసంలో తొలిసారిగా విద్యా కేంద్రం ప్రారంభం కావడంతో గడ్డమడుగు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తుకు ఇది ఒక ముఖ్యమైన అడుగని వారు అభిప్రాయపడ్డారు.



# ఆరోగ్యకరమైన గ్రామ నిర్మాణానికి శాఖల సమన్వయం అవసరం

**-ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ విజయకుమార్**

**దుమ్ముగూడెం, ఆగస్టు 5 (ప్రభాతవార్త):**




ఆరోగ్యం పోషకాహారం పారిశుధ్యం రక్షిత మంచినీరు తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ విజయకుమార్ అన్నారు. ములకపాడు గ్రామంలో ఆరోగ్యం-పోషకాహారం అంశాలపై బుధవారం ఒక సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ దుమ్ముగూడెం మండలంలోని 44 గ్రామాల్లో ఆరోగ్యం పోషకాహారం అంశాలపై పనిచేస్తోందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా 5 గ్రామాల్లో కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పూర్తిగా సేంద్రియ పద్ధతిలో కూరగాయలను పండించి వాటిని అంగన్వాడీ కేంద్రాలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా అవగాహన కల్పిస్తున్నామని పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి అనంతరం అవసరమైన వారికి ఎన్.ఆర్.సి లో చేర్పించి మెరుగైన చికిత్స పోషకాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాలల స్నేహపూరిత పంచాయతీగా తీర్చిదిద్దుతామని ప్రగళ్లపల్లి సర్పంచ్ నవీన్ తెలిపారు. దుమ్ముగూడెం పిహెచ్సి వైద్యుడు డాక్టర్ రుక్మాకర్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలు తప్పనిసరిగా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యాధుల నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పంచాయతీ ఆధ్వర్యంలో రక్షి త మంచినీరు, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. వి హెచ్ ఎస్ ఎన్ డి కార్యక్రమాలను ప్రతి నెలా సమర్థవంతంగా నిర్వహించి గర్భిణీలు బాలింతలు పిల్లలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, చిరుధాన్యాలు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది వైద్య శాఖ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తత,అవగాహనే ఆయుధం

**-పోలీస్ కమిషనర్**



**ఖమ్మం క్రైమ్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):**

సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తత, అవగాహనే ఆయుధమని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు.సైబర్ నేరాలపై అవగాహన కల్పించడానికి సైబర్ జాగృక్త దివస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ రోజు సురక్షా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ అనే ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమాన్ని నగరంలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం మానవ జీవితాన్ని అపూర్వంగా సులభతరం చేసినప్పటికీ, అదే సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజల సొమ్ము, వ్యక్తిగత సమాచారం, గోప్యతపై దాడులు చేయడం ఆందోళనకరంగా మారిందన్నారు. నగదు



లావాదేవీల స్థానంలో యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, డిజిటల్వాలెట్లు, ఆన్లైన్ కొనుగోళ్లు, సామాజిక మాధ్యమాల వినియోగం విస్తరించడంతో సైబర్ నేరాలకు అవకాశాలు పెరిగాయని అన్నారు.సైబర్ నేరాల నివారణలో ప్రతి పౌరుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్, సీవీవీ సంఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదన్నారు. తెలియని లింక్‌లను నొక్కకూడదన్నారు. ప్రతి ఖాతాకు వేర్వేరు బలమైన సంకేత పదాలను ఉపయోగించాలన్నారు. రెండు దశల ధృవీకరణ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన సందేశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని,అనుమానాస్పద కాల్ వస్తే వెంటనే కాల్ నిలిపివేసి సంబంధిత సంస్థ అధికారిక నంబర్లకు సంప్రదించాలన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు, నకిలీ వెబ్సైట్లు, నకిలీ మొబైల్ యాప్లు, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రకటనలు, ఉద్యోగాల పేరుతో మోసాలు,పెట్టుబడుల పేరుతో మోసాలు,డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరింపులు, ఓటీపీలు, యూపీఐ అభ్యర్థనలు,క్యూఆర్ కోడ్ల ద్వారా డబ్బు దోచుకునే కొత్త పద్ధతులు విస్తృతంగా పెరిగాయని, నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో మరింత చురుకుగా మారుతుండగా, సాధారణ ప్రజలలో అవగాహన అంతే వేగంగా పెరగకపోవడం సమస్యను మరింత క్లిష్టతరం చేస్తోందన్నారు. ప్రతి నెల వందల సంఖ్యలో సైబర్ మోసాలపై ఫిర్యాదులు నమోదవుతున్నాయని, లక్షల రూపాయల మేర ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అత్యంత విద్యావంతులు కూడా నేరగాళ్ల మానసిక వ్యూహాలకు మోసపోవడం ఈ నేరాల స్వరూపాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఒక్కసారి బ్యాంకు వివరాలు, ఓటీపీ,యూపీఐ పిన్ లేదా వ్యక్తిగత సమాచారం నేరగాళ్ల చేతికి చేరితే కొన్ని నిమిషాల్లోనే బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నాయని తెలిపారు. ఇటీవలి కాలంలో ప్రమాదకరంగా మారిన నేరాల్లో 'డిజిటల్ ఆరెస్టు' మోసాలని, కేంద్ర దర్యాప్తు సంస్థలు, పోలీసు అధికారులు పేర్లు చెప్పి వీడియో కాల్ ద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ గంటల తరబడి ఫోన్లోనే ఉంచి వారి నుంచి లక్షల రూపాయలు బదిలీ చేయించుకునే సంఘటనలు వెలుగు చూశాయని,అలాగే పెట్టుబడి పెడితే రోజుల్లోనే రెట్టింపు లాభాలు వస్తాయని నమ్మిస్తూ నకిలీ ట్రేడింగ్ యాప్ల ద్వారా లక్షల రూపాయలు కాజేసే సంఘటనలు కూడా పెరుగుతున్నాయని అన్నారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన లింక్లను తెరవడం, అపరిచిత యాప్లను డౌన్లోడ్ చేయడం, ఓటీపీలు చెప్పడం, క్యూఆర్ కోడ్లను విచక్షణారహితంగా స్కాన్ చేయడం, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలను అధికంగా పంచుకోవడం, ఒకే సంకేత పదాన్ని అన్ని ఖాతాలకు ఉపయోగించడం వంటి అలవాట్లు నేరగాళ్లకు అవకాశాలను కల్పిస్తున్నాయని తెలిపారు.ఆన్లైన్ మోసాలు లేదా ఆర్థిక సైబర్ నేరాలు జరిగితే బాధితులు వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని,ఇది 24 గంటలూ పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్,ఇన్స్పెక్టర్లు కరుణాకర్,బాలకృష్ణ, మోహన్‌బాబు, భానుప్రకాష్, ఉస్మాన్ షరఫ్,ఎస్సైలు రంజిత్ కుమార్,విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# మున్నేరు వంతెన పై ద్విచక్ర వాహనాలు తాత్కాలికంగా పునరుద్ధరణ

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

జలగంనగర్ కాల్వొడ్డు మధ్య వున్న మున్నేరు వంతెన వద్ద నీటి ఉధృతి ప్రవహించడం ద్వారా తాత్కాలికంగా నిర్మించిన చప్టలు దెబ్బతినడంతో వాహనాలు, ప్రయాణికులు ప్రమాదాల భారీన పడకుండా పాత మున్నేరు వంతెన పై ద్విచక్ర వాహనాలను తిరిగి తాత్కాలికంగా పునరుద్ధరించాలనిపోలీస్ కమిషనర్ సునీల్ దత్ ట్రాఫిక్ పోలీసులకు ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని గతంలో పడిన భారీ వర్షాలతో మున్నేరు వద్ద నీటి ఉధృతి ప్రవహించడంతో స్థానిక ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు,ట్రాఫిక్ అంతరాయం, వాహనాలు, ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మున్నేరు ప్రాంతాన్ని సందర్శించి అధికారులకు ముందస్తు పలు సూచనలు చేశారు.

# వేణుకుమార్‌కు మరోసారి అండగా నిలిచిన మాజీ ఎంపీ నామ

**-వేణుకుమార్ డిశ్చార్జ్ బిల్లు మాఫీ చేయించిన మాజీ ఎంపీ నామ**

**-క్లిష్ట సమయంలో మానవత్వం చాటిన మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం వైద్యవిభాగం,ఆగస్టు 5(ప్రభాతవార్త):**

గ్రూప్స్ నోటిఫికేషన్ల విడుదలలో జాప్యంపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ముదిగొండ మండలం లక్ష్మీ మ్రపురం గ్రామానికి చెందిన జి.వేణుకుమార్ సోమవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మరోసారి మానవత్వాన్ని చాటుతూ ఆస్పత్రి యాజమాన్యంతో నేరుగా మాట్లాడి వేణుకుమార్ డిశ్చార్జ్ బిల్లును మాఫీ చేయించారు. ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి చేరిన వేణుకుమార్‌కు సకాలంలో వైద్యసేవలు అందించిన డాక్టర్ కేసోజు భారత్‌బాబు,ఆస్పత్రి వైద్యబృందం,నర్సింగ్ సిబ్బందిని నామ అభినందించారు. ఇప్పటికే నామ ట్రస్ట్ తరఫున వేణుకుమార్‌కు రూ.50 వేల ఆర్థిక సాయం అందించిన నామ వారి కుటుంబంపై ఆర్థికభారం తగ్గించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. వేణుకుమార్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం వేణుకుమార్, ఆయన కుటుంబ సభ్యులు ఫోన్‌ద్వారా నామకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేణుకుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నామ, జీవితంలో ఇంకా ముందుకు వెళ్లాలని, సాధించాల్సింది చాలా ఉందని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. వేణుకుమార్ త్వరగా పూర్తిగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షి ంచిన ఆయన, నిరుద్యోగ యువత ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని మరోసారి విజ్ఞప్తి చేశారు.

# నేత్రదానం-దేహదానం

**-అన్నం శ్రీనివాసరావు**

**ఖమ్మం అర్బన్, ఆగస్టు 5(ప్రభాత వార్త)**



మరణానంతరం కూడా వెలుగును,జీవన సందేశాన్ని పంచే మహాదానం నేత్ర దానం అని అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు అన్నారు.ఖమ్మం పట్టణం,రోటరీ నగర్ నివాసి కొత్తపల్లి వెంకమ్మ (80 సంవత్సరాలు) మరణానంతరం, వారి కుటుంబ సభ్యులు తీసుకున్న మానవతా నిర్ణయంతో మంగళవారం అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేత్రదానం చేశారు. సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ..అన్నం శ్రీనివాసరావు ప్రోత్సాహంతో, అన్నం ఫౌండేషన్ వద్ద ఖమ్మం నేత్రనిధి బృందం నేత్ర సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని అన్నారు . ఈ మహోన్నత దానం ద్వారా ఇద్దరు కార్నియా అంధులకు తిరిగి చూపును ప్రసాదించే అవకాశం లభించిందని అన్నారు.అంతేకాకుండా కొత్తపల్లి వెంకమ్మ దేహాన్ని వైద్య విద్యార్థుల విద్యాభ్యాసం, వైద్య పరిశోధనల కోసం నల్గొండ జిల్లా, నార్కట్‌పల్లి లోని కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు దేహదానం చేయడం ద్వారా, వారి కుటుంబం మరో గొప్ప మానవతా సేవను సమాజానికి అందించారు బాధాకరమైన సమయంలో కూడా మానవత్వాన్ని చాటుతూ, మరొకరి జీవితంలో వెలుగులు నింపే ఈ గొప్ప నిర్ణయం తీసుకున్న దాత కుటుంబ సభ్యులకు ఖమ్మం నేత్రనిధి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలుతెలిపారు .కుటుంబ సభ్యులు వారి సేవాభావం, మానవతా దృక్పథం సమాజానికి ఆదర్శప్రాయమైనది. కొత్తపల్లి వెంకమ్మ దేహదానాన్ని రాత్రి 8:40 గంటలకు నల్గొండ జిల్లా, నార్కట్‌పల్లి లోని కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు విజయవంతంగా అందించేందుకు విశేష సహకారం అందించి చిలుకపాటి హనుమంతరావు, పగడాల నాగేశ్వరరావుకి అన్నం శ్రీనివాసరావు కిఅలాగే నేత్ర సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఖమ్మం నేత్రనిధి సిబ్బంది శ్రీ ఇనుపనూరి అంబేద్కర్,శ్రీ ఎల్. ప్రవీణ్ కుమార్ కు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

**-సైబర్ క్రైమ్ డి.ఎస్.పి ఆర్.వి.ఫనింద్ర**

**-హార్వెస్ట్‌లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం**

**ఖమ్మం విద్యావిభాగం ఆగస్టు 5, ప్రభాత వార్త:**



హార్వెస్ట్ జూనియర్ కళాశాలలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో "సైబర్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ"అంశంపై సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి (ఇంటిలిజెన్స్)సి.హెచ్. ఆర్.వి.ఫనింద్ర, సి.ఐ. బి.రవి కుమార్, ఎస్.ఐ.లు జి.రంజిత్ కుమార్, విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, ఫిషింగ్, ఓ.టి.పి మోసాలు, సోషల్ మీడియా భద్రత, డిజిటల్ చెల్లింపులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బలమైన పాస్వర్డ్ వినియోగం, వ్యక్తిగత సమాచారాన్ని రక్షి ంచుకునే విధానాపై అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులు, నకిలీ కాల్స్, తప్పుడు ఉద్యోగ ఆఫర్లు వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ భద్రత కోసం ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రజావాణిలో 64 వినతులు

### తక్షణ పరిష్కారానికి మేయర్ ఆదేశం

కొత్తగూడెం కార్పొరేషన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:




కొత్తగూడెం నగరపాలక సంస్థలో బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 64 వినతులు అందాయి. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మేయర్ మూడ్ గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికంగా డ్రైనేజీ కాలువల నిర్మాణం, కాలువల శుభ్రత, పారిశుధ్య సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. ప్రజలు సమర్పించిన వినతులను పరిశీలించిన మేయర్ మూడ్ గణేష్, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువ కావడానికే నగరపాలక సంస్థలో ప్రతి వారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆర్.ఆర్. విజయానందతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కళాకారుల మహా పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారులను ప్రజాప్రభుత్వం గుర్తించి, వారికి తగిన గౌరవం, సంక్షేమం, ఆర్థిక భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ, ఉద్యమ కళాకారుడు కాంపెల్లి వంశీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ సీతారామాలయం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి సన్నిధి వరకు ఈ నెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర కళాకారుల మహా పాదయాత్ర పోస్టర్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్వంచలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ కళాకారులకు ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఉద్యమ కళాకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, సంక్షేమం, ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మహా పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పైడిపల్లి మహేష్, పెద్దమ్మగుడి మాజీ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఉద్యమ కళాకారులు కాంపెల్లి లక్ష్మణ్, కాంపెల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో రాజకీయ పార్టీల సహకారం కీలకం

### జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) 2026 కార్యక్రమంలో రాజకీయ పార్టీల సహకారం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన, నివాసం మార్చుకున్న (షిఫ్ట్ అయిన) ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)2026 కార్యక్రమం పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు గడువు పొడిగించడంతో అదనపు సమయం లభించిందని, ఆ సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని మిగిలిన పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన పురోగతిని వివరిస్తూ, మొత్తం 9,96,198 మంది ఓటర్లకు సంబంధించి 8,60,051 ఎన్యూమరేషన్ ఫారాలు (86.33 శాతం) డిజిటైజ్ కాగా,



1,29,263 ఫారాలు (12.98 శాతం) అన్ కలెక్టబుల్‌గా నమోదయ్యాయని తెలిపారు. దీంతో డిజిటైజ్ చేసిన ఫారాలు, అన్‌కలెక్టబుల్ ఫారాలు కలిపి మొత్తం 9,89,314 ఫారాల ప్రక్రియ పూర్తై జిల్లా 99.31 శాతం పురోగతి సాధించిందన్నారు. ప్రస్తుతం కేవలం 6,884 ఫారాలు (0.69 శాతం) మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యాపింగ్ పూర్తయిన ఓటర్ల వివరాలు నేరుగా ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటరు జాబితాలో చేరుతాయని తెలిపారు. ఆన్‌మ్యాప్డ్ కేసులను ప్రత్యేకంగా పరిశీలించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలో మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, నివాసాన్ని మార్చుకున్న ఓటర్ల వివరాలను ధృవీకరించి సంబంధిత ఆధారాలతో ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2026 కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శనలు నిర్వహించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తుండగా, ఆగస్టు 10లోగా పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు, అదే రోజు నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై విచారణ, పరిష్కార ప్రక్రియ చేపట్టి, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్‌కు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేసి, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్,కాంగ్రెస్ పార్టీ శ్రీనివాసరెడ్డి, బిజెపి అండ్ కృష్ణ, శివ, ఆమ్ ఆద్మీ పార్టీ రాంబాబు, సిపిఐ బాలరాజు ఇతర గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాలో "సురక్ష కా తిరంగా - సైబర్ స్వతంత్ర తెలంగాణ"

### మహిళా కళాశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన

### పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సురక్ష కా తిరంగా - సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సి న అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఎక్కువ జరుగుతున్న



డిజిటల్ అరెస్ట్, స్టాక్ మరియు బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, లోన్ యాప్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, ఏపీకే ఫైళ్ల ద్వారా జరిగే సైబర్ నేరాలు, మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల వినియోగం వంటి సైబర్ మోసాల గురించి ఎస్పీ ఉదాహరణలతో విద్యార్థినులకు వివరించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు, ఉద్యోగ అవకాశాలు, సినిమా అవకాశాలు, తక్కువ వడ్డీ రుణాలు వంటి ఆకర్షణీయమైన ఆఫర్లను నమ్మి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు పంచుకోవద్దని సూచించారు.అదేవిధంగా సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తూ, డిజిటల్ లావాదేవీల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ సంస్థల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, ఓటిపిలు, కేవైసీ అప్‌డేట్, లోన్‌లు లేదా రివార్డుల పేరుతో వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, గోప్యమైన సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని, సకాలంలో ఫిర్యాదు చేస్తే నష్టపోయి న నగదును తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని, అతివేగం, నిరక్ష ్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడప డం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండా లని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సైబర్ సెల్ సిఐ జితేందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశా ల ప్రిన్సిపాల్, సైబర్ సెల్ పోలీసు అధిక ారులు, సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## సర్ ప్రోగ్రాంలో రాష్ట్రంలో నంబర్ 1 గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలో నంబర్1 స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 99 శాతం ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తికాగా, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో 100 శాతం పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ విజయానికి సహకరించిన రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్ఏలు, బీఎల్‌వోలు, అధికారులను అభినందించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో కలెక్టర్ అంకిత్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఆగస్టు 10 నాటికి మిగిలిన ఓటర్ల వివరాలను కూడా పూర్తి చేసి




ఎన్యూమరేషన్ ప్రక్రియను శాతం శాతం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధులు వై. శ్రీనివాస్ రెడ్డి, పూణెం శ్రీనివాస్ మాట్లాడుతూ... పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలతో కూడిన జిల్లాలో 99 శాతం ఎన్యూమరేషన్ పూర్తి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపిన కలెక్టర్ అంకిత్, జాయింట్ కలెక్టర్ వేణుగోల్‌తో పాటు జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందించారు.

# మధిర పట్టణంలో రహదారుల విస్తరణకు చర్యలు

**ఆక్రమణలు తొలగింపునకు**

**సిద్ధమైన అధికారులు**

**నిరసన వ్యక్తం చేసిన విపక్షాలు**

**ఈనెల 10 వరకు**

**గడువు ఇచ్చిన అధికారులు**



మధిర ఆగస్టు 5 ప్రభాతవార్త

మధిర పట్టణం లో రహదారి విస్తరణ పనులకు రోడ్లు భవనాల శాఖ చర్యలు చేపట్టింది. మండల పరిధిలోని ఆత్కూరు రింగు నుండి మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడు గ్రామం వరకు రహదారిని రోడ్డు ఇరువైపులా 50 మీటర్ల నిడివితో విస్తరణకు ప్రాథమిక చర్యలను బుధవారం ఆర్ అండ్ బి శాఖ అధికారులు చేపట్టారు. మధిర మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ ఇజ్రాయిల్ పాల్ పట్టణ సీఐ దోమల రమేష్ ఆర్ అండ్ బి డి ఈ శంకర్రావు మున్సిపల్ సిబ్బంది ఆర్ అండ్ బి సిబ్బంది గతంలో మార్కింగ్ చేసిన విధంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఆక్రమణల తొలగింపుకు చర్యలు చేపట్టారు. దీంతో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు ముందస్తు సమాచారం లేకుండా అధికారులు చర్యలు చేపట్టడంపై తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. గతంలో మున్సిపల్ శాఖ అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులను మంజూరు చేసి ఇప్పుడు ఆక్రమణల పేరుతో తొలగింపు చేయడం దుర్మార్గమైన చర్య అని వారు అధికారుల తీరును విమర్శించారు.

**అయినవారికి ఒక విధంగా ఇతరులకు మరో విధంగా**

పట్టణంలో రోడ్డు విస్తరణ చర్యల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో 40 అడుగులకు మరికొన్ని ప్రాంతాల్లో 45 అడుగులకు 50 అడుగులకు నిర్దేశిస్తూ ఆర్ అండ్ బి అధికారులు ఇష్టానుసారంగా మార్కింగ్లు ఇచ్చారని పలువురు ఈ సందర్భంగా అధికారులను నిలదీశారు. అంబేద్కర్ సెంటర్లో ఆయన వారికి ఒక విధంగా ఇతరులకు మరో విధంగా మార్కింగ్ ఇవ్వడం జరిగిందని, అంబేద్కర్ రింగ్ వద్ద కేవలం 45 అడుగులకు పరిమితి చేయడం పట్ల విమర్శలు వెలువెత్తాయి. ఈ ప్రాంతంలో డ్రైనేజీ కాలువలు గతంలో 16 అడుగులకు పైన ఉన్న వాటిని అధికార పార్టీకి చెందిన కొంతమంది ఆక్రమించుకొని బిల్డింగులు కట్టుకున్నారని ఇప్పుడు ఆక్రమణల తొలగింపులో కూడా అధికారులు వారికి వంత పాడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రమాదాలు జరిగా అవకాశం ఉన్న ప్రాంతంలో రహదారిని 50 అడుగులకు విస్తరించాల్సిందేనని వారు డిమాండ్ చేశారు.

**ఈనెల 10 వరకు గడువు.**

ఆర్ అండ్ బి అధికారులు ఇచ్చిన మార్కింగ్ మేరకు సదర్ భవన నిర్మాణాల యజమానులు ఆక్రమణలను తొలగించుకోవాలని కమిషనర్ ఇజ్రాయిల్ పాల్ కోరారు. 11వ తేదీ నుండి ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు చేపడతామని ఆర్ అండ్ బి డిఈ శంకర్రావు తెలిపారు.




## 'దోస్త్' ప్రత్యేక గడువు పెంపు

**మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

**ప్రిన్సిపాల్ యర్నం చిన్నప్పయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 05:



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ ప్రక్రియలో భాగంగా ప్రవేశాల పొడిగింపు గడువును సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ యర్నం చిన్నప్పయ్య కోరారు. ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రత్యేక గడువును పొడిగించినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులతో పాటు నూతనంగా ప్రారంభించిన ఏఈడీపీ కోర్సులోనూ ప్రవేశాలు లభిస్తాయని చెప్పారు. అర్హులైన విద్యార్థులు ఆధార్ అనుసంధాన ఫోన్ నంబరు, పదో తరగతి, ఇంటర్ మెమోలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో కళాశాలలో సంప్రదించాలని సూచించారు. కళాశాలలో అధునాతన భవనాలు, డిజిటల్ విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో పాటు సుదూర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా అందుబాటులో ఉందని ఆయన తెలిపారు

# అపరిచితుల మాటలు నమ్మి ఆన్లైన్ లో డబ్బు పంపొద్దు

**సైబర్ క్రైమ్ ల పై**

**పోలీసుల అవగాహన సదస్సు**

మధిర ఆగస్టు 5 ప్రభాతవార్త



అపరిచితులను నమ్మి ఫోన్లలో నగదులను చెల్లింపులు చేయరాదని పట్టణ సీఐ దోమల రమేష్ ప్రజలను కోరారు.సురక్ష కా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ, సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంలో భాగంగాఆన్లైన్ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో పలు కూడళ్లలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుమతులు, తక్కువ వడ్డీ లోన్లు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం అని ఎవరైనా చెబితే సైబర్ మోసగాలు అని గుర్తించాలని కోరారు.విద్యార్థులు ఇంటర్నెట్ ను విద్య కోసం, విజ్ఞానం కోసం ఉపయోగించాలన్నారు. బ్యాంక్ ఖాతా వివరాలు అడిగిన, సర్వీస్ ఛార్జింగ్ కోరడం వంటి అంశాలు సైబర్ నేరస్తులే ఎక్కువగా వాడుతుంటారని గుర్తించాలని ఆయన కోరారు. అలాగే ఆన్లైన్ పెట్టుబడులు, డిజిటల్ అరెస్ట్ అంటే నమ్మవొద్దన్నారు. సైబర్ మోసాలు, వాటి నివారణ ,సైబర్ మోసాలు జరుగుతున్న విధానం గురించి, వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ ఆగస్టు మాసాన్ని సురక్ష కా స్థిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ కార్యక్రమం నిర్వహిస్తూ సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రణాళిక చేయడం జరిగిందని మధిర టౌన్ సీఐ అన్నారు. ఈ సందర్భంగా సీఐ గారు మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన కొద్దీ సమాజంలో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరికి వేగమంతమైన ఇంటర్నెట్ అందుబాటులో ఉంటుందని, ప్రజలకు అవసరమైన వనరులు పెరిగాయని విలాసాలు పెరిగాయని అన్నారు. ఈ క్రమంలో అవగాహన లోపం వల్ల అపరిచితులు చెప్పే మాటలు నమ్మి వివిధ రకాలుగా పెట్టుబడులు పెట్టడం వ్యక్తిగత వివరాలు తెలపడం ఓటిపి పిన్ నెంబర్ వివరాలు తెలపడం వల్ల సైబర్ మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. అపరిచితుల మాటలు నమ్మి ఆన్లైన్లో ఎవరికీ డబ్బులు పంపించవద్దని అన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరగాళ్లు సరికొత్త పంథాలో అమాయకులను మోసం చేస్తున్నారని అన్నారు. సమాజంలో సైబర్ మోసాలు జరుగుతున్న విధానాలను ఆయన వ్యాపారస్తులకు క్షుణ్ణంగా వివరించారు. గతంలో దేశవ్యాప్తంగా 2024 సంవత్సర కాలంలో 25వేల కోట్లు సైబర్ మోసగాళ్ళు దొంగలించారన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పోలీసు శాఖ తీసుకున్న చర్యలు, ప్రజా అవగాహన కార్యక్రమాల వల్ల 2025 సంవత్సరంలో సైబర్ మోసాలు చాలా తగ్గుదల నమోదైనది, దీనిపై ఇంకా ప్రజల్లో చైతన్యం రావాలి. సైబర్ మోసానికి గురైన డబ్బు దేశం దాటిపోతోంది అన్నారు. ప్రజల అత్యాశ, దురాశ వల్లనే ఎక్కువ మోసాలు జరుగుతున్నాయి అన్నారు. ఇంటి వద్ద ఉండే డబ్బు సంపాదించవచ్చు అంటే నమ్మి సర్వీస్ ఛార్జీలు చెల్లిస్తున్నారు, డిజిటల్ అరెస్ట్ అంటే భయపడి డబ్బులు పంపిస్తున్నారు, ఆన్లైన్ లో పెట్టుబడితే ఎక్కువ లాభం వస్తుంది అని నమ్మించి తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం చూపి ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టగానే మోసం చేసి డబ్బు దోచేస్తున్నారు. మరి ఇలాంటి సైబర్ మోసాలకు విద్యావంతులు బాధితులు అవుతున్నారు అన్నారు. గతంలో ఇలాంటి మోసాలకు గురైన విధానాన్ని విద్యార్థులు తెలిపినారు. విలువైన బహుమతులు వచ్చాయని, తక్కువ వడ్డీకే లోన్లు ఇస్తామని, లేదా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని ఎవరైనా చెబితే వారిని సైబర్ మోసగాళ్లుగా గుర్తించాలి. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి ఆన్లైన్ ద్వారా ఎలాంటి నగదు బదిలీలు చేయకూడదు. సాంకేతికతపై అవగాహన ఉన్న విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా, తమ కుటుంబ సభ్యులను, చుట్టుపక్కల వారిని కూడా చైతన్య పరచాలని కోరారు.

## ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

**వ్యక్తికి గాయాలు**

ఆళ్లపల్లి 05 ఆగస్టు ప్రభాతవార్త:



ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో వ్యక్తికి గాయాలు అయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే బుధవారం రాఘుపురం గ్రామానికి చెందిన ఆలేం మల్లేష్ 45 తన బంధువుల ఇంటికి గుండాల మండలం సాయనపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా బాటన్ననగర్ మూలమల దగ్గర మూత్ర విసర్జన కోసం ద్విచక్ర వాహనాన్ని పక్కన పెట్టి మూత్రం వస్తుండగా ఇల్లందు నుంచి గుండాల వెళ్లే లారీ ద్విచక్ర వాహనాన్ని మల్లేష్ ను ఢీకొట్టడంతో కుడికాలు ఇరగడంతో రహదారి మార్గంలో వెళ్తున్న వ్యక్తులు గమనించడం తో ఢీకొట్టిన లారీ వెళ్లిపోవడంతో ఆళ్లపల్లి 108కు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది పరమ సునీల్, కుమార్, ఆకాష్, గమ్యస్థానానికి చేరుకొని అక్కడే ఈ యంటీ ఆకాష్ ప్రధమ చికిత్స చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలింపు చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు

## తూముల షట్టర్లు దెబ్బతిని వృథాగా పోతున్న వర్షపు నీరు

**పెనగడప రైతుల ఆవేదన**

**- వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్**

చుంచుపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:



చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామ పరిధిలోని పెద్ద చెరువు, ఎర్ర చెరువు, చిట్యాల కుంట చెరువుల తూముల షట్టర్లు దెబ్బతినడంతో ఇటీవల కురిసిన వర్షాల నీరు భారీగా వృథాగా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఇరిగేషన్, సింగరేణి అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నీటి వృథాను అరికట్టేందుకు రాళ్ల, ఇసుక బస్తాలతో తాత్కాలికంగా అడ్డుకునే ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు. పెద్ద చెరువు, ఎర్ర చెరువు, చిట్యాల కుంట చెరువుల షట్టర్లను వెంటనే మరమ్మతులు చేసి వర్షపు నీటిని నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షలో ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 05:

త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, వ్యూహాలు, ఓటరు నమోదు ప్రక్రియపై బుధవారం హైదరాబాద్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమన్వయంతో జరిగిన ఈ సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటర్ల నమోదు, పార్టీ బలోపేతంపై పలు సూచనలు చేశారు. ఎన్నికల్లో విజయమే లక్ష ్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారని ఆయన తెలిపారు.



**గూడు కోసం గుక్కపెడుతున్న ఆదివాసి కుటుంబం**

**అధికారులారా..ఈ కన్నీటి గోడును పట్టించుకోండి**

**ముగ్గురు పిల్లలతో మూలకు తలదాచుకుంటున్న వైనం**

**ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ....**

**పనికి వెళ్తేనే పట్టెడు... లేకపోతే పస్తులు..**

**ఆధునిక యుగంలో ఓ గిరిజన కుటుంబం దీనగాథ**

# ఆమాత్యా.....ఆలకించరూ..





**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 05**

ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ,రోజు వారి కూలి పనులకు పోతూ ముగ్గురు ఆడపిల్లలతో పొట్ట గడుపుకుంటూ నివసించటానికి గూడు లేక,స్థానిక అధికారులకు గోడు వెళ్లపోసుకున్నా పలితం లేక ఆమాత్యా,మమ్ముల్ని,మా పిల్లలను ఆదుకోరూ అంటూ ఓ గిరిజన కుటుంబం గూడు కోసం గుక్కపెడుతుంది. ప్రభుత్వాలు పేదలకు సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా,ఇంకా కొందరు నిరుపేదలు మాత్రం కనీసం తలదాచుకునే గూడు లేక దుర్భర జీవితం గడుపుతున్నారు. అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన పర్సిక వెంకన్న-సుమలత దంపతుల కుటుంబం అలాంటి విషాద జీవితానికి ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది.చుట్టూ బరకాలతో,గాలి వస్తె లేచిపోయే ఉన్న పగిలిపోయిన రేకులు పైకప్పుగా ప్రమాదంలో ఉన్న అరకొర ఇంటిలో ఈ గిరిజన దంపతులు తమ ముగ్గురు ఆడపిల్లలతో నివాసం ఉంటున్నారు. ఎండాకాలంలో మండే ఎండకు ఇంట్లోనే ఉక్కపోత, వర్షం పడితే పైకప్పు నుంచి నీరు కారుతుండటంతో పిల్లలతో కలిసి ఓ మూలకు చేరి తలదాచుకుంటూ రాత్రులు గడపాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది.కుటుంబ పెద్ద వెంకన్న ట్రాక్టర్ డ్రైవర్గా పని చేస్తూ వచ్చిన కూలితోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు.ఆయన భార్య సుమలత రోజువారీ కూలి చేస్తేనే ఇంట్లో పొయ్యి అంటుతుంది.పని దొరికితే భోజనం,లేకపోతే పస్తులే వారి దినచర్యగా మారింది.పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పట్ల ఈ కుటుంబం ఎన్నో ఆశలు పెట్టుకుంది.ఎన్నో సార్లు అధికారులకు అర్జీలు పెట్టుకున్నా ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మా పేర్లు రాలేదని, వారు తీవ్ర మనోవేదన వ్యక్తం చేస్తున్నారు.చుట్టూ పరదాలతో సంచార జాతుల డేరా గూడు కంటే దీనంగా ఉన్న మా గుడిసె నాకు అనర్హతగా మారిందా అనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితిని చూసిన గ్రామస్థులు కూడా స్పందిస్తూ,సామాజిక న్యాయం పేరుతో ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నాయని చెబుతున్నారు.కానీ నిజంగా ఇలాంటి నిరుపేద కుటుంబాలకు ఇల్లు రాకపోతే ఇదేనా సామాజిక న్యాయం అని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కుటుంబ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, మానవీయ కోణంలో స్పందించి పర్సిక వెంకన్న-సుమలత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముగ్గురు చిన్నారుల భవిష్యత్తుకు భరోసా అందించే ఇల్లు అధికారులు అందజేస్తారా లేదా అనేది వేచి చూడాలి. ఆమాత్యుల,అధికారుల స్పందనే ఈ కుటుంబానికి కొత్త జీవితాన్ని ఇవ్వగలదు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

**-జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్.**

**-జిల్లాలో ఇప్పటివరకు 86.98 శాతం ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్.**

**-రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**కలెక్టరేట్,ఆగస్టు 5 (ప్రభాతవార్త):**

ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని ఇప్పటివరకు 86.98 శాతం ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్ అయ్యాయని, పోలింగ్ స్టేషన్ వారీగా డిజిటలేషన్ నివేదికను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేస్తున్నా మని తెలియజేశారు. ప్రత్యేక పరిశీలనలో జిల్లాలో 95,740 మంది ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారినట్లు, 33,134 మంది మరణించినట్లు గుర్తించామని మరియు 42,814 మంది ఓటర్లు మ్యాపింగ్ పూర్తికాలేదని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి భారత ఎన్నికల సంఘం సవరిం చిన షెడ్యూల్ విడుదల చేసిందని, ఆగస్టు 10, 2026 నాటికి ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్ తో పాటు పోలింగ్ స్టేషన్లో హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో 19 కొత్త పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయటానికి ప్రతిపాదించినట్టు తెలి పారు. కొత్త పోలింగ్ స్టేషన్లను వీలైనంతవరకు ప్రభుత్వ భవనాల్లోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియ జేశారు. ఆగస్టు 15 ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురిస్తామని, సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు, లైవ్ లో స్వీకరిస్తామని, వాటిని అక్టోబర్ 15 నాటికి పరిష్కరించి, అక్టోబర్ 19 ఓటర్ జాబితాలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, ఎస్ డి సి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఏ గోపాలరావు, జి సూర్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు ఏం రమేష్, బి వేణుగోపాల్, సిపిఎం పార్టీ తరఫున దొంగల తిరుపతిరావు, బిజెపి ప్రతినిధి వి. రాజేష్, టిడిపి పార్టీ ప్రతినిధి కృష్ణ ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ, ఇతర రాజకీయ పార్టీ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు**




**కొత్తగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదులు, దర్యాప్తు, చార్జిషీట్ల దాఖలు, కోర్టు విచారణ, బాధితులకు పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, పెండింగ్ కేసుల పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. 2014 నుంచి 2026 జూలై వరకు జిల్లాలో మొత్తం 1,104 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యా యని, వీటిలో 196 కేసులు తప్పుడు కేసులు గా తేలగా, 908 కేసులు నిజమైనవిగా నిర్ధారణ అయ్యాయని తెలిపారు. 859 కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేయగా, 12 కేసుల్లో శిక్షలు నమోదయ్యాయని, 373 కేసుల్లో నిందితులు నిర్దోషులుగా విడుదల కాగా, 472 కేసులు కోర్టు విచారణ దశలో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం 49 కేసులు దర్యాప్తు దశలో కొనసాగు తున్నాయని తెలిపారు. జిల్లా పోలీసు సూపరిం టెండెంట్ రోహిత్ రాజు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యా ప్తును నిరం తరం పర్యవేక్షి స్తూ పెండింగ్ కేసుల ను వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడు తున్నామని తెలిపారు. 2016 నుంచి అమలులో ఉన్న మూడు దశల పరిహార విధానం ప్రకారం, ఎఫ్ఐఆర్ నమోదైన 949 కేసుల్లో 928 కేసులకు జిల్లా కలెక్టర్ ఆమోదం లభిం చగా, 823 కేసులకు పరిహారం మంజూ రైంద ని, 105 కేసులు పెండింగ్లో ఉన్నాయని తెలి పారు. చార్జిషీట్లు దాఖలైన 702 కేసుల్లో 580 కేసులకు పరిహారం మంజూ రైందని, 122 కేసులు పెండింగ్లో ఉన్నాయని, కోర్టు తీర్పు వెలువడిన 7 కేసులకు సంబంధించి అన్ని 7 కేసుల్లోనూ పరిహారం పూర్తిగా చెల్లించినట్లు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డిఓ మధు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్,సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీ రాంబాయి, కోలూరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ప్రొఫెసర్ జయశంకర్‌కు నిజమైన నివాళి

**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**-జయశంకర్ చూపిన బాటలోనే తెలంగాణ ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చారు కేసీఆర్**

**ఖమ్మం అర్బన్,ఆగస్టు 5(ప్రభాత వార్త)**



తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ప్రొఫెసర్ జయశంకర్‌కు నిజమైన నివాళని,వారి చూపిన బాటలోనే తెలంగాణ ఉద్యమాన్ని కేసిఆర్ విజయతీరాలకు చేర్చారని మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ మేధావి, పోరాటస్ఫూర్తి ప్రధాత ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆయనను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం, మార్గదర్శకత్వం, త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన చూపిన బాటలోనే తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ముందుకు నడిపించారని, అచంచల సంకల్పం, మొక్కవోని దీక్ష,సాహసోపేత పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. తెలంగాణ గౌరవాన్ని, సామాజిక-రాజకీయ అస్తిత్వాన్ని, స్వాభిమానాన్ని పరిరక్షించుకోవడమే ప్రొఫెసర్ జయశంకర్‌కు మనం అందించే నిజమైన ఘననివాళి అని మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పునరుద్ఘాటించారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. వ్యవసాయం, సాగునీరు,విద్యుత్,తాగునీరు, సంక్షేమం,మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అన్నిరంగాల్లో విశిష్టమైన పురోగతి సాధిస్తూ, సబ్బండ వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని సకల జనుల అభ్యున్నతికి కృషిచేయడం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ కలల తెలంగాణను సాకారం చేసే దిశగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేసిందని తెలిపారు.

# దొంగలు హల్చల్!

**నిద్రిస్తున్న మహిళ మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన దొంగలు...**

**మొన్న రావికంపాడు లో....**

**నిన్న సీతయ్య గూడెం లో...**

**రేపు మరెక్కడో అంటూ...ఆందోళన చెందుతున్న మండల ప్రజలు.....**

**పోలీసులకు సవాల్ గా మారిన వరుస దొంగతనాలు....**

**పోలీసులకు సమాచారం ఇచ్చిన సకాలంలో స్పందించడం లేదంటూ ఆరోపణలు....**

**ఘటన స్థలాన్ని సీఐ శ్రీ లక్ష్మి పరిశీలన..**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు...**

చంద్రుగొండ, ప్రభాతవార్త....

చంద్రుగొండ మండలంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు హల్ చల్ సృష్టించారు ఒకేరోజు పలు గ్రామాలలో మూడు ఇండ్లలో దొంగతనాలకు పాల్పడి బీభత్సం సృష్టించడంతో అర్ధరాత్రి మండల ప్రజలు భయాందోళనకు గురై ఆందోళన చెందినారు .....మొన్న రావికంపాడు లో ఏడు లక్షలకు పైగా బంగారం దొంగతనానికి గురి కాగా నిన్న సీతయ్య గూడెంలో లక్షలు విలువ చేసే బంగారం చోరీకి గురి కాగా..... రేపు మండలంలో మరెక్కడ దొంగతనం జరుగుతుందో అంటూ మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారుదీంతో మండలంలో జరుగుతున్న వరుస దొంగతనాలు పోలీసులకు సవాల్ గా మారింది .స్థానిక పోలీసులు.... దొంగతనాలు చేస్తున్న దొంగలను పట్టుకోవడంలో విఫలం కావడంపై ప్రభాతవార్త అధ్యయనం చేయగా పోలీస్ స్టేషన్లో సరైన మెనూ తో పాటు తగిన సిబ్బంది లేకపోవడమే ప్రధాన కారణంగా ఆ శాఖ కొందరు ప్రభాత వార్త కు తెలిపారు.పోలీస్ స్టేషన్లో ఉన్న సిబ్బంది మెనూ ప్రకారం చూస్తే ఎస్ హెచ్ ఓ ... నుండి హోంగార్డు వరకు 20 మందికి పైగా ఉన్నట్లు సమాచారం అందులో స్థానికంగా ఉండి విధులు నిర్వహించే సిబ్బంది సింగిల్ డిజిట్..... దాటకపోవడం గమనహర్దం మిగిలిన అందరూ వివిధ కారణాలతో పోస్టింగ్ మాత్రం చంద్రుగొండలో ఉన్న విధులు మాత్రం సీఐ, డిఎస్పి, ఎస్పి, కార్యాలయంలో గన్ మాన్ల తోపాటు ఆయా కార్యాలయాలకు ఎటాచ్ చేయడంతో స్థానిక పోలీస్ స్టేషన్వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులకు సరైన న్యాయం జరగటం లేదంటూ పలువురు బాధితులు బహిరంగంగానే పోలీసులపై ఆరోపణలు చేస్తున్నారు. దీన్ని ఆసరా చేసుకునివిధులు నిర్వహిస్తున్న కొందరు తమ విధులను ముగించుకొని ఇండ్లకే పరిమితం కావడంతో నిత్యం ప్రజల మధ్యలో గ్రామాలలో తిరగవలసిన బ్లూ కోడ్ వాహనం ఎప్పుడు చూసినా పోలీస్ స్టేషన్ లోనే దర్శనమిస్తుంది. వీటిని అన్నిటిని గుర్తించిన దొంగలు మండలంలో రాత్రి





పగలు అని తేడా లేకుండా దొంగతనాలు చేస్తూ మండల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు అంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇకపోతే..... మంగళవారం అర్ధరాత్రి జరిగిన దొంగతనం మండలంలోని తీవ్ర చర్చనీయంగా మారింది ఒకే రోజు రెండు గ్రామాలలో దొంగతనాలకు పాల్పడి లక్షల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు తెలుస్తుంది.ముందుగా మంగళవారం అర్ధరాత్రి సీతయ్య గూడెం లోనే చింతల ధనలక్ష్మి అనే మహిళ ఇంట్లో ఇంటి ఆవరణంలో నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి సుమారు ఒకటిన్నర సమయంలో దొంగలు ఇంట్లోనికి ప్రవేశించి ధనలక్ష్మి మెడలో ఉన్న బంగారపు పుస్తెలతాడును కట్ చేసి తీసుకెళ్లే క్రమంలో ధనలక్ష్మికి మేలుకువ రావడం పెద్దగా అరవడంతో దొంగలు అక్కడినుండి పారిపోయారు తీరా మెడలో చూసుకుంటే బంగారం పుస్తెలతాడు కట్ చేసి పోయినా మిగిలిన ముక్క పక్కపై ఉన్న తాడుని గుర్తించిన ధనలక్షి ్మ మెడలో ఉన్న తాడుని చూసుకొని కనిపించకపోవడంతో తాడును ఎత్తుకెళ్లినట్లు గుర్తించి చుట్టుప్రక్కల వెతికిన దొంగలు అప్పటికే అదే గ్రామంలో దుంప సురేష్ ఇంట్లోకి ప్రవేశించి దొంగతనం చేసేందుకు ప్రయత్నించగా కుటుంబ సభ్యులు గమనించి అరవడంతో అక్కడి నుండి నేరుగా దామచర్ల గ్రామానికి చేరుకొని సంగొండి ముత్తయ్య ఇంట్లో నిద్రిస్తున్న ముత్తయ్య అత్త బొమ్మ కంటి సీతా మహాలక్షి ్మ మెడలో తాడుని దొంగలు కట్ చేసి లాగే క్రమంలో మహాలక్ష్మికి మేలకువ వచ్చి అరవడంతో తాడును గట్టిగా పట్టుకోవడం దొంగలు తాడును వదిలేసి పారి పోయినట్లు ముత్తయ్య తెలిపాడు దీంతో బుధవారం ఉదయాన్నే సీతయ్య గూడెం గ్రామంలో జరిగిన ఘటనపై స్థానిక పోలీసులకు అదే గ్రామానికి చెందిన ఓ సీనియర్ నాయకుడు స్వయంగా ఎస్ఐ కె సమాచారం ఇచ్చిన సరిగా స్పందించడం లేదంటూ ఆరోపించినారు ఉదయం 6 గంటలకు పోలీసులకు సమాచారం ఇస్తే 9 గంటలకు తమ సిబ్బందిని ఘటనా స్థలానికి పంపిం చారంటూ పోలీసులపై అసహణం వ్యక్తం చేసినట్లు సమాచారం ఎట్టకేలకు. పది గంటలకి మండలంలో జరిగిన ఘటనపై జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి తన సిబ్బందితో సీతయ్య గూడెంలో జరిగిన ఘటన స్థలానికి చేరుకున్నారు.బాధితుల నుండి వివరాలు స్వీకరించి చుట్టు ప్రక్కల ఉన్న సిసి కెమెరా లలో దొంగల ఆనవాళ్లను పరిశీలించినారు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ శ్రీలక్ష్మి ప్రభాతవార్తకు తెలిపారు.

# భవిష్యత్తో సింగరేణి మనుగడ కోసం మరిన్ని పోరాటం

**మణుగురు ఓసి సింగరేణికి దక్కడం హర్షణీయం**

**ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం గట్టి ప్రయత్నం**

**సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగామ మార్చేందుకు కృషి**

**విలేకరుల సమావేశంలో ఎంఎల్ కూనంనేని**

కొత్తగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త

మణుగూరు పికే బ్లాక్ సింగరేణికి దక్కడం హర్షణీయమని, ఇది సిపిఐ, ఏఐటియూసి విజయమని, భవిష్యత్లో సింగరేణి సంస్థ మనుగడకు మరిన్ని ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరిభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణుగూరు పికే ఓసి డిప్ ప్రైవేటు పరం కాకుండా సిపిఐ ఏఐటియూసి కలిసి చేసిన పోరాట ఫలితంగానే సింగరేణికి దక్కిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలు మార్లు చేసిన అభ్యర్ధన మేరకు సింగరేణికి దక్కడంతో కార్మికులంతా ఆనందంతో ఉన్నారని తెలిపారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ కూడా సింగరేణికే దక్కిందని గుర్తు చేసారు. కొత్తగూడెం ప్రాంతం మనుగడ సాగేందుకు పెనగడవ, పెనుబల్లి రాంపురం అనిశెట్టిపల్లి పునుగుడుచెలక హేమచంద్రాపురం ప్రాంతాల్లో ఓపెన్ కాస్టు చేయవచ్చుని చెప్పారు. కొత్తగూడెంలో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నామని, ఇక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు కావడం ద్వారా ప్రయాణాలు సులవుతాయని, పారిశ్రామిక ప్రాంతమైన ఈ జిల్లాలో ఎయిర్ పోర్టు ఎంతో అవసరమని చెప్పారు. కొత్తగూడెం కేంద్రంగా పాస్పోర్టు సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, పోస్టాఫీసు అనుసంధానంగా ఈ పాస్పోర్టు సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, ఇందుకు సానుకూల స్పందన వస్తోందన్నారు. కొత్తగూడెం జిల్లా ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించామని, ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే



రూ.10 కోట్లతో నేషనల్ స్కిల్ డవల్మెట్ సెంటర్ ఏర్పాటుకు అనుమతులు వచ్చాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ విద్యాలయం కూడా త్వరలో జిల్లాకు రానుందని కూనంనేని తెలిపారు. కొత్తగూడెం బస్టాడ్ పునః నిర్మాణం త్వరలో ప్రారంభం కానుంది. అదే విధంగా పాల్వంచ బస్టాండ్ను కూడా నూతన హంగులతో తీర్చిదిద్దేంకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం బైపాస్కు రూ.500 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఈ బైపాస్ రోడ్ నిర్మాణం పూర్తయితే పట్టణంలో వాహనా రద్దీ తగ్గనుందన్నారు. నియోజకవర్గ సమాగ్రాభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని, ప్రాధాన్యతా క్రమంలో నిధులు వెచ్చించి ప్రజలకు మోళిక వసతులు కల్పించేందుకు కృషి జరుగుతుందన్నారు. చిన్నచిన్న గ్రామాలు మొదలుకుని పట్టణాలు, కార్పొరేషన్ వరకు సిసి రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతూ నిధులు తెప్పించి పనులు చేస్తున్నామని కూనంనేని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రతీ బుధవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో నియోజక వర్గాన్ని అన్ని విధాలు అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకునండా కృషి చేస్తామని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం (ఏఐటియూసి) ప్రధాన కార్యదర్శి కొరిమిరాజ్ కుమార్, వంగా వెంకట్ రమణమూర్తి వైవిరావు, జి వీరస్వామి, రత్నకుమారి, సందెబోయిన శ్రీనివాసరావు, ప్రశాంత్, జలీల్ పాషా, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు కొమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు ప్రాణవాయువు... రక్తదానమే మహాదానం

**ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా స్ఫూర్తికి నాంది...**

**ఎమ్మెల్యే సమక్షంలో సీఐ స్వచ్ఛంద రక్తదానం**

**“ఒక యూనిట్ రక్తం... పలువురి ప్రాణాలకు భరోసా“ అంటూ యువతకు డి.ఎస్.పి వెంకన్న బాబు పిలుపు**

ఇల్లందు, ఆగస్టు 5, ప్రభాతవార్త

సమాజానికి సేవ చేయడానికి పెద్దగా సంపద అవసరం లేదని, ఒక యూనిట్ రక్తాన్ని దానం చేస్తే ఒకటి కాదు అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి రక్తదాన ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఆసుపత్రి ప్రాంగణం సేవా భావంతో నిండిపోగా, ప్రజాప్రతినిధులు, పోలీసులు, వైద్యులు, యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసూతి కేసులు, తలసేమియా, రక్తహీనత వంటి అనేక సందర్భాల్లో రక్తం అత్యంత కీలకమవుతుందని తెలిపారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదని, స్వచ్ఛంద రక్తదాతలే రోగులకు ప్రాణదాతలుగా నిలుస్తారని చెప్పారు. అందుకే ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ఏడాదికి కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.యువత సేవా దృక్పథంతో ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో రక్తదానంపై అవగాహన కల్పించాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, వైద్యుల పర్యవేక్షణలో అన్ని జాగ్రత్తలు తీసుకొని రక్తాన్ని సేకరిస్తారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భయాలు, అపోహలను వీడి సమాజానికి




ఉపయోగపడే ఈ మహత్తర సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.సీఐ రక్తదానం... అందరికీ ఆదర్శంమెగా రక్తదాన శిబిరంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ స్వయంగా రక్తదానం చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమానికి హాజరైన యువత కూడా సీఐని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావడం విశేషం.ప్రభుత్వ ఆసుపత్రిపై పెరుగుతున్న ప్రజల విశ్వాసంఇల్లందు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇటీవలి కాలంలో మెరుగైన వైద్య సేవలు అందుతుండటంతో ప్రజల విశ్వాసం మరింత బలపడుతోంది. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వెంటనే రక్తం అందించాలనే లక్ష ్యంతో నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరం ఆసుపత్రి సేవా కార్యక్రమాల్లో మరో మైలురాయిగా నిలిచింది. సేకరించిన రక్తం అత్యవసర చికిత్సలు, ప్రమాద బాధితులు, ప్రసూతి కేసులు, తలసేమియా బాధితుల చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందని వైద్యులు తెలిపారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. సమాజం పట్ల బాధ్యతతో ముందుకు వచ్చిన రక్తదాతల సేవా భావం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, డీఎస్పీ యు. వెంకన్న బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్, సీఐ తాటిపాముల సురేష్, వార్డు కౌన్సిలర్లు కొర్లపాటి కిరణ్, మెరుగు కార్తీక్, కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బొళ్ళ సూర్యం, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, యువత, స్వచ్ఛంద రక్తదాతలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సీతమ్మ సాగర్ ను అడ్డుకున్నదే కాంగ్రెస్ పార్టీ

**రాజీవ్ సాగర్ జాప్యం మీ పుణ్యమే**
**పది సంవత్సరాలు ప్రాజెక్టు ను**
**పడావు పెట్టింది కాంగ్రెస్**
**కెసిఆర్ కలల ప్రాజెక్టు సీతారామ ప్రాజెక్ట్**
**రేగా కాంతారావు మానస పుత్రిక**
**మారెళ్ళపాడు.**
**ప్రతి ఎకరాకు సాగునీరిచ్చే దాకా పోరాటం.**
**ప్రభుత్వం పై ధ్వజమెత్తిన**
**బిఆర్ఎస్ నాయకులు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 05:**

రాజీవ్ సాగర్ జాప్యం కాంగ్రెస్ పుణ్యమేనని,రాజీవ్ సాగర్ పేరుతో 2005 నుండి 2014 వరకు తొమ్మిది సంవత్సరాలు జాప్యం చేసి ప్రాజెక్టు నిర్మించలేకపోయారని,తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ఇక్కడ గోదావరి నీటిని ఆంధ్రాకు తరలించే ఈ ప్రాజెక్టును రీ డిజైన్ చేసి జల దోపిడీ ని అడ్డుకొని 6.5 లక్షల ఎకరాలకు పైగా సాగునీరినందించే ప్రాజెక్టు తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కలల ప్రాజెక్టు సీతారామ ప్రాజెక్టు అని,ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తట్టెడు మట్టి తీయకుండా స్విచ్చులు వత్తి ఈ ప్రాజెక్టు ద్వారా తరలించిన నీటినే మంత్రులు నెత్తిన చల్లుకోవడం తప్ప రైతులకు చేసింది ఏమీ లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీపై ధ్వజమెత్తారు.అశ్వాపురం మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజీవ్ సాగర్ శంకుస్థాపన చేసింది 2005 సంవత్సరం లో నని ఆనాటి నుండి 2014 మే నెల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా రాజీవ్ సాగర్ ని పూర్తి చేయలేకపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో 2017 సంవత్సరంలో సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి ఐదు సంవత్సరాల కాలంలో 90 శాతం పైగా పనులు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీళ్లు ఇచ్చి సస్యశ్యామలం చేసే ప్రయత్నం బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. సీతారామ డిపిఆర్ లో మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం లేకపోయిన సందర్భంలో అప్పటి రేగా కాంతారావు చొరవతో 2023 జనవరిలో మంజూరు చేపించి 25 కోట్ల రూపాయలను తక్షణమే నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యి చందంగా మూడు సంవత్సరముల కాలంలో చేసింది ఏమీ లేకపోయినా ప్రస్తుత ఎమ్మెల్యే మోటార్ ఏర్పాటు చేసి మేమే ఈ పనులు చేసాము, ప్రాజెక్టు తెచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందని ఎద్దేవా చేశారు.అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా, మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకానికి తట్టెడు మట్టి తీయకుండా, నిర్మించకుండా ఉన్న పరిస్థితుల్లో,స్థానికంగా ఉన్న భద్రాద్రి జిల్లా రైతాంగాన్ని మరచి ఖమ్మం జిల్లా రైతులకు సాగునీళ్లు తీసుకు వెళుతుంటే స్థానిక ఎమ్మెల్యే అచేతనంగా ఉండిపోతే బిఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటం వలన మారెళ్ళపాడు పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు.ఆ పనులు కూడా నత్తనడకన సాగుతుంటే బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేసిన పోరాటం వల్ల,ఎక్కడ ఈ ప్రాంత రైతుల ఆగ్రహానికి గురవుతామోనని,రాష్ట్రం లోని నలుగురు మంత్రులు,స్థానిక శాసనసభ్యులు పరుగులు పెడుతున్నది నిజం కాదా, అన్నారు.సీతమ్మ బ్యారేజ్ 37 టిఎంసి నీటిని గోదావరిలో నిల్వ సామర్థ్యంతో గత ప్రభుత్వంలో మంజూరై చక చక పనులు జరుగుతున్న సందర్భంలో కోర్టులలో కేసులు వేసి సీతమ్మ బ్యారేజ్ కి అడ్డుగా నిలిచి పనులను నిలిపించింది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. ఆనాడు కోర్టులలో కేసులు వేపించి అడ్డుకొని ఇప్పుడు నవ్విపోదురు గాక నాకేల సిగ్గు అన్నట్లు ఈరోజు సీతమ్మ బ్యారేజ్ కు పర్యావరణ అనుమతులు తెచ్చాం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రైతు వ్యతిరేకి ఎవరో,రైతుల పక్షపాతి ఎవరో రాబోయే రోజుల్లో రైతులే నిర్ణయిస్తారని,కనీసం యూరియా బస్తాలు ఇయ్యటం కూడా ఈ ప్రభుత్వానికి చేత కావట్లేదన్నారు.రోజుకొక యాప్ పేరుతో రైతుల చెప్పులు అరిగేలా యూరియా కోసం తిప్పించుకుంటున్నారని,వారి ఉసురు ఈ ప్రభుత్వానికి తగులుతుందన్నారు.మీరెన్ని పర్యటనలు చేసినా,ఎన్ని మాయ మాటలు చెప్పినా,రేగా కాంతారావు మానస పుత్రిక మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గం లోని ప్రతి చివర ఎకరా వరకు సాగునీరు అందించేదాకా రైతుల పక్షాన పోరాటం ఆపేది లేదన్నారు. అశ్వాపురం మండలంలోని 24 గ్రామపంచాయతీలలోని చెరువులు కుంటలు నింపిందాక కొట్లాడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మద్ది మల్లారెడ్డి, యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,ఈదర సత్యనారాయణ,వెన్న అశోక్ కుమార్,నెలపట్ల సత్యనారాయణ రెడ్డి,ముత్రం సమ్మయ్య, చిలక వెంకటరామయ్య, శివారపు డాక్టర్ బాబు,దేవనబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 12 డెకరేషన్, ఈవెంట్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 05:**



మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల డెకరేషన్ అండ్ ఈవెంట్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశం విజయవంతంగా నిర్వహించారు . ఈ సమావేశంలో సభ్యులందరి అభిప్రాయాల మేరకు ఆగస్టు 12న అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికలు నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. కావున నాలుగు మండలాల డెకరేషన్, ఈవెంట్ ఆర్గనైజర్స్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంగారుబాబు, వజ్జ నరేష్, ఉమా మాస్టర్, మోహన్ రావు, మడకం వెంకట్, గోపాల్, విష్ణు, వడ్డే శంకర్, ఉపేందర్, గుడ్ల సతీష్, జానంపేట శ్రీను, సంపత్, నాగరాజు, రవి, అమర్, రంజిత్, లక్ష్మణ్ తదితర యజమానులు, కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 05:**



మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా శాఖ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గొండ్ల సురేష్, వార్డు సభ్యురాలు కోలపిన్ని మానస, కళాశాల ప్రిన్సిపాల్ నల్లగట్ల సత్య ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫామ్స్, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతి కల్పించడం జరుగుతుందని వారు తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత మార్కులతో ఉత్తీర్ణులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాబూరావు, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

**ఐసిడిఎస్ సీడీపీఓ మంగతా**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 05:**



అశ్వాపురం తల్లి పాల వల్ల పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని బూర్గంపాడు ప్రాజెక్టు సీడీపీఓ మంగతార అన్నారు.మండల పరిధిలోని తుమ్మలచెరువు రైతు వేదికలో బుధవారం మల్లెల మడుగు సెక్టార్ పరిధిలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ మంగతార హాజరై మాట్లాడుతూతల్లిపాల ప్రాముఖ్యత పై తల్లులకు అవగాహన కల్పించారు . అనంతరం గర్భిణీ కి శ్రీమంతం చేశారు. సెక్టార్ సూపర్వైజర్ ధనలక్ష్మి ృ, తుమ్మల చెరువు గ్రామ సర్పంచ్ నరేష్, గ్రామ కార్యదర్శి దినేష్, ఏఎన్ఎం లు,ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్ లు, గర్భిణీలు,బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అవగాహనా సదస్సులో సిఐ సిహెచ్ ఎల్లయ్య**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 05:**

నేటి డిజిటల్ యుగంలో రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం సీఐ సిహెచ్.ఎల్లయ్య సూచించారు.బుధవారం అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ ఎల్లయ్య మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,సందేశాలు,అనుమానాస్పద లింకులను నమ్మవద్దని,ఓటీపీ,బ్యాంకు ఖాతా వివరాలు,ఏటీఎం పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్లైన్కు ఫిర్యాదు చేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. ఎంపీడీవో ముత్యాలరావు, అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదరులాల్,ఉప సర్పంచ్ తుళ్ళూరి ప్రకాష్రావు, పంచాయతీ కార్యదర్శి యాకూబ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధే మా ధ్యేయం

**తుర్రంవారి గూడెం సర్పంచ్ కుంజా జాన్**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 05:**



గ్రామ సమస్యల సత్వర పరిష్కారం, గ్రామాభివృద్దే మా ధ్యేయమని తుర్రంవారి గూడెం సర్పంచ్ కుంజా జాన్ తెలిపారు.తుర్రంవారి గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కుంజ జాన్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామంలోని పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యంగా గ్రామంలో ప్రస్తుతం వీధి లైట్ల నిర్వహణ మరియు తాగునీటి సరఫరా వ్యవస్థ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ,ఈ సౌకర్యాలను భవిష్యత్తులో మరింతగా విస్తరించి అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే మురుగునీటి సమస్య తలెత్తకుండా సైడ్ డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు నూతన డ్రైనేజీలను నిర్మించాలని మరియు పారిశుధ్యం, ఇతర ప్రాథమిక వసతులను మరింత మెరుగుపరచాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుంజ జాన్ మాట్లాడుతూ, గ్రామంలో ఇప్పటికే అందుతున్న మంచి సౌకర్యాలను మరింతగా అభివృద్ధి చేస్తామని,సైడ్ డ్రైనేజీలతో సహా అన్ని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇస్తూ,గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హర్యా నాయక్,పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలుపై అవగాహనే రక్షణ

**: సీఐ తిరుపతి**



**గుండాల ఆగస్టు 8 ప్రభాతవార్త :** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్షా కా తిరంగా" కార్యక్రమంలో భాగంగా గుండాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలం లోని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ తిరుపతి పాల్గొని మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కేవైసీ మోసాలు, డీప్ ఫేస్ ఫేక్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, సోషల్ మీడియా ఫేక్ ప్రొఫైల్ మోసాలు, పెట్టుబడి (ఇన్వెస్ట్‌మెంట్) మోసాలు, ఫేక్ లింక్స్ మోసాలు వంటి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే,తెలియని వ్యక్తులతో వ్యక్తిగత, బ్యాంకు, ఓటీపీ, పిన్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ముందుగా ధృవీకరించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ ప్రొఫైల్స్, డీప్ ఫేక్ వీడియోలు, అధిక లాభాల పేరుతో వచ్చే పెట్టుబడి ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని మోసపోవద్దని సూచించారు. ఎవరైనా పోలీసుల పేరుతో ఫోన్ చేసి డబ్బులు లేదా వ్యక్తిగత వివరాలు అడిగితే నమ్మవద్దని, పోలీసులు ఫోన్ ద్వారా డబ్బులు అడగరని స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని, వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకొని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ సమాచారాన్ని చేరవేయాలని కోరారు. ఎస్ ఐ శ్రవణ్ ప్రజలను ఉద్దేశిస్తూ "అప్రమత్తంగా ఉండండి – అవగాహన పెంచుకోండి – సైబర్ నేరాల నుండి సురక్షితంగా ఉండండి" అని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఇల్లందుఅర్బన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బుధవారం ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు మండలంలోని ధనియాలపాడు, మొండితోగు, మామిడిగుండాల గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. తీవ్రమైన అనారోగ్యంతో చికిత్స ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం ఎంతో ఉపశమనంగా మారుతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రతి వర్గానికి చేరువయ్యే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ప్రజా పాలనకు నిదర్శనమని అన్నారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వైద్య చికిత్సకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, దిశ కమిటీ సభ్యురాలు బానోత్ శారద, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి, సర్పంచులు పాయం లలిత, ధనసరి స్రవంతి, బాలకృష్ణ, బొజ్జాయిగూడెం పంచాయతీ ఉప సర్పంచ్ అరెం కిరణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

## కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బావ్ సింగ్ నాయక్ ఆగ్రహం

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



మాజీ మంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని ఇల్లందు బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు అజ్మీరా బావ్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్, సామా రామ్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ విశ్వాసాలను, సనాతన ధర్మాన్ని అవ మానించేలా ఉన్నాయని ఆరోపించారు. ప్రకృతిని దైవ స్వరూపంగా భావించి పూజించే సంప్రదాయాన్ని రాజ కీయాలతో ముడిపెట్టడం తగదన్నారు. దేవతారాధన, యాగాలు, పూజలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించామని, రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణతో పాటు దేశం సస్యశ్యామలం కావాలని ఆయుత చండీయాగం కూడా నిర్వహించామని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. హరీష్ రావుపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరంగానే కాకుండా ప్రజాక్షేత్రంలో కూడా తగిన సమాధానం ఎదుర్కోవాల్సి వస్తుందని బావ్ సింగ్ నాయక్ హెచ్చరించారు.

# సమస్యలపై తమ్ములకు వినతి

**చర్ల,ఆగస్టు5 ( ప్రభాతవార్త )**



చర్ల మండల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామి ఇచ్చారు.బుధవారం వాజేడు మండలంలో జరిగే ఓ ప్రవేటు కార్యక్రమానికి హాజరవుతూ మార్గ మధ్యలో చర్లలో కొద్దిసేపు ఆగారు. కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు చర్లలో నెలకొన్న ప్రజా సమస్యలపై వినతి పత్రాలు అందజేసారు.వద్దిపేట చెక్ డ్యామ్ నిర్మించాలని రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యాలని కోరారు.ఈ సందర్భంగా సమస్యల పరిష్కారాని కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా మంత్రి పర్యటన తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికివారే వినతి పత్రాలు సమర్పించడం చర్చాంశనీయం అయ్యింది.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## అక్షయ్‌ను అభినందించిన డీఎస్పీ

**పాల్వంచ, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



ఆగస్టు 1న హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో, కరాటే, కుంగ్‌ఫూ ఛాంపియన్ షిప్‌లో పాల్వంచ మేరీ అసోసియేషన్‌కు చెందిన కోచ్‌లు మరియమ్మ, రాము శిక్షణలో బర్ల అక్షయ్ గోల్డ్ మెడల్‌తో పాటు ఛాంపియన్ కప్‌ను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నటుడు సుమన్ ప్రతిభను అభినందించగా, అనంతరం పాల్వంచ డీఎస్పీ చేతుల మీదుగా గోల్డ్ మెడల్, కప్‌ను అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పోలీస్ యూనియన్ కల్లూరు డివిజన్ మెంబర్‌గా వియం బంజర్ ఎస్ హెచ్ ఓ కే. వెంకటేష్ ఏకగ్రీవం

**పెనుబల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త**



పోలీస్ యూనియన్ కల్లూరు డివిజన్ మెంబర్ గా వియం బంజర్ ఎస్ హెచ్ ఓ కే. వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పోలీస్ యూనియన్ ఎన్నికల్లో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సురేష్, జ్యోతి బసు లు ఘన విజయం సాధించారు. జిల్లా పోలీస్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రెండు స్థానాలకు గాను వి ఎం బంజర్ పోలీస్ స్టేషన్లో మంగళవారం పోలీస్ యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. 72 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో సురేష్, జ్యోతిబసు, రాజమల్లు, రంగారావు లు ఈ నలుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. బుధవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ ఫలితాల్లో సురేష్ కి 50 ఓట్లు, జ్యోతి బసు కి 43 ఓట్లు సాధించి ఘన విజయం సాధించారు. రాజమల్లు 27, రంగారావు 24 ఓట్లు సాధించారు. విజయం సాధించిన సురేష్, జ్యోతి బసు లకు అధికారులు, తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎరువుల బుకింగ్ యాప్ ఎఫ్ఎఫ్ఎస్ పై అవగాహన

**పెనుబల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త** సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు వి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి డివిజన్ వ్యవసాయశాఖ అధికారులకు, సత్తుపల్లి డివిజన్ లోని అన్ని మండలాల ఎరువుల డీలర్లకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఎరువుల బుకింగ్ యాప్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ గురించి బుధవారం పెనుబల్లి రైతు వేదిక నందు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరైతు సోదరులందరూ కూడా ఇకనుంచి ఈ ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని దీని ద్వారా అవసరం మేరకు మాత్రమే ఎరువులు వినియోగం ఉంటుందని, వాస్తవ రైతులకు కచ్చితంగా ఎరువులు దొరుకుతాయని తెలిపారు. రైతులు తమ స్మార్ట్ ఫోన్ లోనే ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని వారి యొక్క భూమి వివరాలను ధ్రువీకరించి కావలసిన ఎరువులను బుక్ చేసుకోవచ్చునీ. ఆధార్ కి లింక్ ఐన మొబైల్ నెంబర్ ద్వారా ఓటిపి తీసుకోవాలని లేదా ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి ద్వారా లాగిన్ అవ్వాలని తర్వాత భూమి వివరాలు సర్వే నంబర్ వారిగా ఎంపిక చేసుకోవాలని, తర్వాత కావలిసిన ఎరువులు మోతాదు పంట ఎంపికని బట్టి వచ్చేస్తాయని వివరించారు. ఈ నెల ఆరో తారీకు నుంచి ఈ యాప్ ను ప్రయోగాత్మకంగా పది జిల్లాల్లో ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి సత్తుపల్లి వి.శ్రీనివాస రెడ్డి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూరు, సత్తుపల్లి మండలాల మండల వ్యవసాయ అధికారులు, సత్తుపల్లి డివిజన్ లోని ఐదు మండలాలకు సంబంధించిన ఏఈవో లు, సత్తుపల్లి డివిజన్ లోని అన్ని మండలాల ఎరువుల డీలర్లు అందరూ పాల్గొన్నారు.

# వర్షాభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: అమర్లపూడి రాము డిమాండ్

**దమ్మపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

వర్షాభావంతో నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ఎఐయుకెఎస్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. బుధవారం రైతాంగ సమస్యలపై డిప్యూటీ తాసిల్దార్‌కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమర్లపూడి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వర్షాలు సజావుగా సకాలంలో ఉంటాయన్న వాతావరణ నిపుణులు మాటలతో ప్రజలంతా వ్యవసాయ సాగుకు సిద్ధపడి విత్తనాలు వేశారు. అక్కడక్కడ చిరుజల్లులు తప్ప భారీ వర్షా లేక రైతంగం అంతా తీవ్ర నష్టపోయారు మొలకెత్తగా




ఎండిపోయే దశలో తీవ్ర విషాదంలో రైతంగం ఉన్నది ఇట్టి పరిస్థితుల్లో వర్షాభావంతో నష్టపోయిన రైతాంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ముఖ్యంగా తిరిగి ప్రత్యామ్నాయ పంటలను సాగుకు ఉపయోగపడే స్వల్ప కాలిక పంట విత్తనాలు ఉచితంగా సకాలంలో క్షేత్రస్థాయిలో అందించాలన్నారు. వ్యవసాయ కూలీలకు కూడా 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజుకి రూ.700 రూపాయలు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ కూలీలకు నెలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 7500 జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోడం దుర్గమ్మ, కారం సంధ్య, పండూరి వీరబాబు, నకిరేకంటి నాగేశ్వరరావు, రాయబారపు వెంకటేశ్వర్లు, ఊకే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శిలు గా ప్రదీప్, వినోద్

**దమ్మపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగ సంఘ కార్యదర్శిలు గా దమ్మపేట గ్రామానికి చెందిన ఆర్యవైశ్య సంఘ యువకులు చారుగుండ్ల ప్రదీప్, దొడ్డా వినోద్ కుమార్‌లు నియమితుల య్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అనిల్ చేతుల మీదుగా నియమకా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఈ పదవులు రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు దారా రమేష్, మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు కు ధన్యవాదములు తెలిపారు. ఆర్యవైశ్య యువజన సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ధారా రమేష్, పసుమర్తి రామభద్రరావు, దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, కక్కిరాల రమేష్, దారా ప్రసాద్, అత్తులూరి సతీష్, సురేష్ అత్తులూరి పోసి, వెంకటేశ్వరావు, ఆర్.జి ప్రదీప్ తదితర ఆర్యవైశ్య సంఘ నాయకులు అభినందనలు తెలిపారు.

## పేటలో క్యాచ్ ది రైన్ పై అవగాహన

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'క్యాచ్ ది రైన' అవగాహన, వన మీజుతిత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి అధ్యక్షత వహించి విద్యార్థులకు నీటి సంరక్షణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లోనూ, విద్యాసంస్థల్లోనూ వర్షపు నీటిని సేకరించే పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు. "క్యాచ్ ది రైన్ వర్షపు నీటిని ఒడిసి పట్టి, భవిష్యత్ తరాలకు నీటిని భద్రపరుద్దాం" అనే ముఖ్యమైన సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. నీటి వృధాను అరికట్టే మార్గాలు, భూగర్భ జలాల పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని, తమ ఇళ్లలో పరిసర ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణ పద్ధతులు అమలు చేయాలని కోరారు. నీటి వనరులను కాపాడుకోవడం సమాజంలో ప్రతీ పౌరుడి ప్రాథమిక బాధ్యత అని పునరుద్ఘాటించారు. అనంతరం వన మీజుతిత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.



## రైతులకు ఇబ్బంది లేకుండా పామాయిల్ మొక్కలను అందించాలి

### మంత్రి తుమ్మల ఆదేశాలు

**దమ్మపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



పామాయిల్ సాగు విస్తీర్ణం తెలంగాణ రాష్ట్రంలో గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పామాయిల్ మొక్కలను సకాలంలో అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు జారీ చేశారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో బుధవారం ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయిల్ ఫెడ్ ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి మంత్రి తుమ్మలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పై దృష్టి సారించాలని ఆయిల్ ఫెడ్ లో మొక్కలు కొరత ఉన్నచో ప్రవేట్ నర్సరీ నుంచి పామ్ ఆయిల్ మొక్కలను సరఫరా చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



తల్లిపాల వారోత్స వాలలో భాగంగా అశ్వారావుపేట ఐసిడిఎస్ పరిధిలోని పేరాయిగూడెం, నెహ్రూనగర్ అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ ముత్తమ్మ ఈ కార్యక్రమాలలో భాగంగా సెంటర్‌ల పరిధిలోని గర్భిణీలకు సా!!మహిక సీమంతాల వేడుకను జరిపారు. అదే విధంగా చిన్నారులకు అన్నప్రసాన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జాఫియా, వార్డు కౌన్సిలర్ మోనిక, అంగన్‌వాడీ టీచర్‌లు వెంకటరమణ, విజయ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కోటగిరి అల్లుడు సుమంత్ మృతి

### నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటి

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, బిఆరఎస్ నాయకుడు కోటగిరి సీతారామస్వామి అల్లుడు సుమంత్ గుండెపోటుతో కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలియగానే అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు కృష్ణా జిల్లా ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామానికి పరుగున వెళ్లారు. సుమంత్ పార్థివదేహం చూసి కంటతడి పెట్టుకున్నారు. పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబాన్ని పట్టుకుని "ధైర్యంగా ఉండండి. ఈ కష్ట సమయంలో మీకు మేము అందరం అండగా ఉంటాం అంటూ తాటి వెంకటేశ్వర్లు ఓదార్చారు. "ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు మీకు ఇవ్వాలి" అని ప్రార్థించారు. కోటగిరి సీతారామస్వామి కన్నీళ్లు చూసి అక్కడున్న ప్రతి ఒక్కరి కళ్లు చెమర్చాయి. ఈ కార్యక్రమంలో తాటితో పాటు నివాళులర్పించిన వారు అశ్వారావుపేట బిఆరఎస్ నాయుకులు కాసాని చంద్రమోహన్, డాక్టర్ భూక్యా ప్రసాద్, జజ్జూరపు శ్రీరామ్మూర్తి, సత్యవరపు సంపూర్ణ గుడవర్తి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.




## జూనియర్ కళాశాల తనిఖీ

**దమ్మపేట రూరల్ ఆగస్టు 6 ప్రభాతవార్త :**



తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ జూనియర్ కళాశాల ను దమ్మపేట ఇంచార్జీ తాహశీల్ధర్ మద్దినేని మురళీ పిర్యాదు మేరకు తనిఖీ చేశారు. కళాశాల లోని విద్యార్థులు వాడే బాత్రూమ్ లు, తరగతి గదులు, వంట శాలను తిరిగి చూశారు.అక్కడ వాతావరణం అపర శుభ్రంగా ఉండటం తో కళాశాల ప్రిన్సిపాల్ ,అధ్యాపకుల తో మాట్లాడి విద్యార్థులు వాడే బాత్రూమ్ లను వంట శాలను, పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఇక్కడ పరిస్థితి నీ ఐటిడిఏ పిఓ రాహుల్ కు వివరించారు.

## నిందితులకు జైలు శిక్షణ

**దమ్మపేట రూరల్ ఆగస్టు 6 ప్రభాతవార్త :**

దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు వేర్వేరు కేసుల్లో నేరం రుజువు కావడంతో దమ్మపేట ఫస్ట్ క్లాస్ జుడిషల్ మినిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి బి. భవాని సంచలన తీర్పునిచ్చారు. 2016 నాటి దాడి మరియు బెదిరింపుల కేసులో (సీసీ నెం. 215/24, క్రైమ్ నెం. 138/2016) ఐపీసీ సెక్షన్లు 324, 506 కింద నిందితులు మిడియం సత్యనారాయణతో పాటు మరొకరిపై నేరం రుజువు కావడంతో వారికి తలా ఒక ఏడాది సాధారణ జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారు. అలాగే 2017 నాటి రోడ్డు ప్రమాద కేసులో (సీసీ నెం. 558/2024, క్రైమ్ నెం. 34/2017) ఐపీసీ సెక్షన్లు 304ఏ, 338, 337 కింద నిందితుడు బాలాజీకి రెండేళ్ల జైలు శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసుల విజయానికి కృషి చేసిన ఏపీపీ కె. శ్రీనివాస్, ఐఓ జె. ప్రవీణ్, సీడీఓ వి. రాంబాబులను అభినందించడం జరిగింది.

## పార్కెలగండి హాస్టల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

**దమ్మపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పార్కెలగండి గ్రామంలో గల ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ మెస్‌ను పరిశీలించి విద్యార్థుల విద్యా నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తూరు ఎంపీపీఎస్ పాఠశాలను పరిశీలించారు. అదే గ్రామంలోని కూరం జయ నివాసాన్ని సందర్శించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం అధికారులతో చర్చించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన పొట్ట అర్జున రావుని పరామర్శించారు. అలాగే స్వయంగా తనే ఆస్పత్రిలో చికిత్స చేయించిన కూరం ముత్యాలుని వారి ఇంటి వద్ద పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి ఫిజియోథెరపీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రుల ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

**వెనుకకుంట సరిహద్దులు గుర్తించిన**

**ఐబీ అధికారులు**

**నెరవేరనున్న పాకల గూడెం రైతుల కోరిక**

**సత్తుపల్లి ఆగష్టు5 ప్రభాతవార్త**

సత్తుపల్లి మండలం బేతుపల్లి రెవిన్యూ పరిధిలోని పాకలగూడెం గ్రామపంచాయతీలోని సత్యనారాయణపురం గ్రామంలోని సర్వే నెంబరు 133 లో 34 ఎకరాల విస్తీర్ణంలోని పూర్వీకులు వెనకుంట చెరువు కోసం కేటాయించారు. ఇట్టి చెరువు కింద దాదాపు 100 ఎకరాలకు పైగా రైతులు ఆయకట్టు సాగు చేస్తున్నారు. ఈ గ్రామపంచాయతీలో ఉన్న ఒకే ఒక ఈ వెనుక్కుంట చెరువు ఆంధ్ర ప్రాంతానికి చెందిన చింతంపల్లి వాసులు 24 ఎకరాలు దొంగ పట్టాలు సృష్టించి పామాయిల్, మొక్కజొన్న, వేరుశనగ, వరి పంట లు సాగు చేసుకోవడంతో క్రమేపీ చెరువు కేవలం ఎనిమిది ఎకరాలకే పరిమితం అవ్వటంతో చెరువు పై నమ్ముకున్న ఆయకట్టు రైతులకు సాగునీరు లేక పంటలు



వండకనానాఇబ్బందులువడుతున్నామని, పాకలగూడెం పంచాయతీకి చెందిన రైతులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ద్వారా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దృష్టికి పలుసార్లు తీసుకెళ్లారు. రైతుల సమస్యలను అర్థం చేసుకున్న రెవెన్యూ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆదేశాల మేరకు బుధవారం నీటిపారుదల శాఖ డీఈ సతీష్, ఏఈలుమల్లికార్జున్, సత్యనారాయణ లు స్థానిక రైతుల ఆధ్వర్యంలో పాకల గూడెం పంచాయతీలోని సత్యనారాయణపురం గ్రామంలో ఉన్న వెనుక కుంట చెరువు విస్తీర్ణాన్ని ఐబీఅధికారులు పరిశీలించారు. చెరువు లోతట్టు ఫుల్ ట్యాంకు లెవెల్ (ఎఫ్ టి ఎల్) ప్రదేశాన్ని పరిశీలించి సరిహద్దులు గుర్తించారు. ఇట్టి గుర్తించిన వివరాలను స్థానిక తహసిల్దార్ కు సమర్పిస్తామని ఈ సందర్భంగా ఐ. బి.డి.ఈ సతీష్ బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. అవసరం అనుకుంటే రెవెన్యూ, ఐబి శాఖల జాయింట్ సర్వే కూడా చేసి రైతుల కోరిక మేరకు చెరువు పూర్తి సరిహద్దులు నిర్ణయిస్తామని డి ఈ తెలిపారు. ఐబి అధికారుల సర్వేలో గ్రామ ఉపసర్పంచ్ చిన్న శెట్టి మాధవరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుమ్మల్ల అప్పారావు, మాజీ సర్పంచ్మల్లిశెట్టిచెన్నారావు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రైతులు ఎప్పటినుంచో ఈ చెరువు సరిహద్దులు గుర్తించాలని కోరిన కోరిక నీటిపారుదల శాఖ అధికారులు రావడంతో పాకల గూడెం రైతుల కోరిక నెర వేరనుంది.

# సత్తుపల్లి భవిష్యత్తుకు జెవిఆర్ ఓసీ-3 బ్లాక్ సింగరేణికే దక్కాలి

**జిల్లా ఎఐటియుసి మహాసభలు**

**జయప్రదం చేయండి**

**ఓసీ లో ముఖ్య కార్యకర్తల**

**సమావేశంలో**

**కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి**

**సత్తుపల్లి ఆగష్టు 5 ప్రభాతవార్త**

సత్తుపల్లి జెవిఆర్ ఓసీలో బుధవారం ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం సత్తుపల్లి ఉపాధ్యక్షులు దార భీమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి మాట్లాడుతూ, ఈ నెల 23, 24 తేదీల్లో సత్తుపల్లిలో నిర్వహించనున్న ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ మహాసభలనుఘనవిజయం చేయాలని కార్మికులు, సీపీఐ పార్టీ కార్యకర్తలు, ఏఐటీయూసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ను



సింగరేణి దక్కించుకోవడం కార్మిక ఉద్యమ విజయమని పేర్కొన్న ఆయన, అదే స్ఫూర్తితో సత్తుపల్లి జెవిఆర్ ఓసీ-3 బ్లాక్ను కూడా సింగరేణికే దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా జరిగితే సత్తుపల్లిప్రాంతభవిష్యత్తుతో పాటు స్థానిక కార్మికులకు ఉపాధి భద్రతకు భరోసా లభిస్తుందనిఅన్నారు. సింగరేణిలో పెండింగ్లో ఉన్న కార్మిక సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని కోరిన వీరస్వామి, ప్రధాన కార్యాలయం ఎదుట ఓవర్మెన్ల సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ సంపూర్ణమద్దతుఉంటుందని స్పష్టంచేశారు. అనంతరం సత్తుపల్లి నూతన



జనరల్ మేనేజర్ వెంకటాచారిని ఏఐటీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని ఆయనను కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్, సీపీఐనాయ కులు దండు ఆదినారాయణ, రామకృష్ణ, బ్రాంచ్ సహాయ కార్యదర్శి భరణి జి. నరసింహారావు, ప్రసాద్, కిషోర్, ఉపేంద్రచారి, భద్రు, యాకూబ్ పాషా, భారత్ శ్రీను, బాలసుబ్రహ్మణ్యం, బరిగెల శేఖర్, వినయ్ కుమార్, శ్రీను, ఈ. సుధాకర్, నరేందర్, మోతీలాల్, భాస్కర్ లాల్, మురళీకృష్ణ చారి, క్రాంతికుమార్, ఉపేందర్, సురేష్, శంకర్, యోబు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**పెనుబల్లి, ఆగష్టు 05, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొండ్రుపాడు గ్రామంలో బుధవారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు, జీవామృతం, ఘనజీవామృతం, బీజామృతం వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, నేల సారాన్ని పెంపొందించే మార్గాలు, తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత గల దిగుబడులను సాధించే విధానాలపై రైతులకు వివరించారు. అలాగే రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను క్రమంగా ఆచరించి, ఆరోగ్యకరమైన




ఆహార ఉత్పత్తితో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా రైతులు ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన పలు సందేహాలను వ్యక్తం చేయగా నిపుణులు వాటికి సమగ్ర సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ప్రకృతి వ్యవసాయ శిక్షకురాలు ఫణిశ్రీ, కేవీకే వైరా శాస్త్రవేత్త, కేవీకే సమన్వయకర్త పావని, ఏఈఓ సమంత, శివకుమార్, పంచాయతీ సెక్రటరీ, గ్రామ సర్పంచ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.




## అరవపల్లి అరుణ కి నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సత్తుపల్లి ఆగష్టు5 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ అనుబంధసత్తుపల్లి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు అరవపల్లి సందీప్ గౌడ్ మాతృమూర్తి అరవపల్లి అరుణ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమలపాషా వారి స్వగృహానికి వెళ్లి అరవపల్లి అరుణపార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ రిహానా కమల్ పాషా. ఈ సందర్భంగా అరవపల్లి అరుణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడినివేడుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం

**కల్లూరు, ఆగష్టు 05, ప్రభాతవార్త**



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం రోడ్డు 15వ వార్డులో బుధవారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు స్థానిక 15వ వార్డు కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వార్డులోని ప్రతి ఇంటికి తిరిగి నాయకులు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంచడం ద్వారానే భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు షేక్ బాజీ, పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసీఆర్ పాటలు పాడుకుంటూ నాట్లు

**పెనుబల్లి, ఆగష్టు 05, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రామచంద్రరావు బంజర్ గ్రామ మహిళలు బుధవారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వరి మళ్ల లో నాట్లు వేసుకుంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మీద ఉన్న అభిమానంతో కేసీఆర్ పాటలతో డాన్సులు వేశారు. రామచంద్ర రావు బంజర ఉప సర్పంచ్ యలమర్తి రాంబాబు, 7వ వార్డు నెంబర్ వాసం వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ వీర అభిమాని సింగిశాల కాంతారావు, మరకాల రాంబాబు, పరిగడుపు రాములు, రొంటి విజయ్, యలమర్తి రాంబాబు పాల్గొన్నారు.

# భూ సమస్యలు వంద శాతం పరిష్కారం

**సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూ రీసర్వే**

**ప్రతీ రైతుకు హద్దులు పెట్టి మ్యాప్ అందిస్తాం**

**సర్వేకు ప్రతీ రైతు తప్పకుండా రావాల్సిందే**

**కొంగర భూ రీసర్వే సభలో కలెక్టర్ దివాకర టిఎస్ వెల్లడి**



**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ రీసర్వే తో భూ సమస్యలు వంద శాతం పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వెల్లడించారు. బుధవారం కొంగర గ్రామం నందు జరిగిన భూ భారతి, భూ రీసర్వే గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. రైతుల నుంచి వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. సర్వే యొక్క ఉద్దేశ్యం ను వివరించారు. ఈ గ్రామ సభలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ పాసు పుస్తకంలో భూమి ఉండి క్షేత్ర స్థాయిలో భూమి లేకున్నా పట్టాదారులో భూమి తక్కువ ఉండి సాగు ఎక్కువగా ఉన్నా ఈ సమస్యలను ఈ భూ రీసర్వే తో పరిష్కారం అవుతుందన్నారు. ప్రతీ రైతు భూ రీసర్వేలో పాల్గొనాలని సూచించారు. 24 గంటల ముందే నోటీసులు అందిస్తారని తెలిపారు. ప్రతీ రైతు సర్వేలో పాల్గొనాలని ఆయన చెప్పారు. 60 రోజులు అనంతరం భూ భారతిలో పెడతామన్నారు. వంద శాతం శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రైతుల మధ్య వివాదం ఉన్న భూముల పై క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి డిస్పోజల్ కేటగిరి లో ఉంచుతామన్నారు. సర్వే మొత్తం ఆధునిక టెక్నాలజీ తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కొలతల ద్వారా ఎంత వస్తే అంత ఇక శాశ్వతం అన్నారు. అందుకే ప్రతీ రైతు ఖచ్చితంగా ఉండాలన్నారు. భూ భారతి లో నమోదు అనంతరం హద్దులు నిర్ణయించి కొత్త పట్టాదారు పాసు పుస్తకంతో పాటు మ్యాపింగ్ తో సహా అందిస్తామన్నారు. గ్రామాలలో ఉండే గెట్ల పంచాయతీ లు తొలిగిపోతాయన్నారు. సర్వే పకడ్బందీగా జరగాలి, రైతులంతా సర్వేలో పాల్గొనాలని ఆయన చెప్పారు. అభ్యంతరాలు ఉంటే తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయవచ్చున న్నారు. రైతులు సర్వేలో పాల్గొని వారి గెట్ల ను చూసుకోవాలని చెప్పారు. సర్వే అంతా బహిరంగంగానే జరుగుతుందన్నారు. ఇందులో ఎలాంటి దాపరికాలు ఉండవన్నారు. ప్రతీ ఒక్కరికి న్యాయం జరగాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్దేశ్య మన్నారు. జిల్లాలో బేతుపల్లి, కాకరవాయి లో సర్వే శర వేగంగా జరుగుతుందన్నారు. కొంగర గ్రామంకు త్వరలోనే 10 ప్రత్యేక బృందాల ద్వారా సర్వే ప్రారంభిస్తారన్నారు. అనంతరం, బుద్దారంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సమాఖ్య భవనంను కలెక్టర్ పరిశీలించారు. మండలంలో నిర్మాణంలో ఉన్న 21 భవనాలను నెల లోపు పూర్తి చేయించాలని ఆదేశించారు. పనుల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య. డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదనరావు, కొంగర గ్రామ సర్పంచ్ మల్లెంపూడి కృష్ణకుమారి, నాయకులు చిట్టూరి శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీరో ఇసుక లారీ సీజ్

**సీతారామ మట్టి దొంగతనం లో తప్పించుకున్న దొంగ**

**కొమ్ముగూడెం ఇసుక రీచ్‌లో దొరికాడు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5**




అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న ఓ లారీని మంగళ వారం అర్ధరాత్రి మణుగూరు పోలీసులు పట్టుకున్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కొమ్ముగూడెం ఇసుక రీచ్ నుంచి లోడు వేసుకుని ర్యాంపు దాటిన టిజి 28 టి 6489 లారీ కి ఎటువంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన మణుగూరు పోలీసులు జీరో లారీని సీజ్ చేసి పోలీసుస్టేషన్ కు తరలించారు. లారీ యజమాని అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి గా గుర్తించినట్లు తెలిసింది. జీరో లారీ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా ఇదే నంబర్ లారీ సోమవారం అశ్వాపురం మండలంలో సీతారామ ప్రాజెక్ట్ నుంచి దొంగతనంగా మట్టి తరలిస్తుండగా ప్రాజెక్ట్ అధికారులు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఉదయం 10 గంటలకు లారీ తో పాటు 2 ఎక్స వేటర్లు ఈ దొంగతనంలో ఉన్నట్లు ప్రాజెక్ట్ ఏ ఈ ఈ ప్రవీణ్ రెడ్డి అశ్వాపురం పోలీసులకు డయల్ 100 కి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వచ్చిన స్టేషన్ సిబ్బంది వివరాలు నమోదు చేసుకున్నప్పటికి స్టేషన్ హౌస్ ఆఫీసర్ అందుబాటులో లేక పోవడం,అధికారి స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదును సిబ్బంది పట్టించుకోక పోవటంతో లారీ తప్పించుకు పోయింది. సీతారామ నుంచి దొంగ మట్టి బొల్లర్ల తో పారిపోయిన లారీ 24 గంటల్లోనే అక్రమంగా ఇసుక రవాణా చేసేందుకు ప్రయత్నించి మణుగూరు పోలీసులకు లారీ చిక్కింది.

## న్యాయ పరిశోధనలో విశిష్ట ఘనత

**డాక్టరేట్ అందుకున్న ఇల్లందు జడ్జి**

**ఇల్లందు, ఆగస్టు 5, ప్రభాతవార్త**



న్యాయ సేవలు అందిస్తూనే పరిశోధనలోనూ ప్రతిభ కనబరిచిన ఇల్లందు ప్రధాన జూనియర్ సివిల్ న్యాయమూర్తి స్వరూప కాటం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకుని ఇల్లందు పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. భారత రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి చట్టం ముందు సమాన రక్షణ కల్పించే అంశంపై చేసిన పరిశోధనకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది.బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకుల చేతుల మీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తూనే ఉన్నత విద్యను అభ్యసించి ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయమని పలువురు కొనియాడారు.డాక్టరేట్ అందుకున్న అనంతరం ఇల్లందు న్యాయవాదుల సంఘం సభ్యులు, కోర్టు సిబ్బంది స్వరూప కాటంను పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్వరూప కాటం మాట్లాడుతూ, ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందడం తన జీవితంలో ఎంతో ఆనందకరమైన సందర్భంగా పేర్కొన్నారు. ఈ విజయానికి తన తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తన భవిష్యత్తును తానే నిర్మించుకోవాలని, విద్యకు ప్రాధాన్యం ఇస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. విద్య మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తుందని, సమాజానికి ఉపయోగపడే మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ యు. వెంకన్న బాబు, కోర్టు సూపరింటెండెంట్ శ్రీరంగం రామకృష్ణ, ఇల్లందు న్యాయవాదుల సంఘం సభ్యులు, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొని స్వరూప కాటంకు అభినందనలు తెలిపారు.



## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కలెక్టరేట్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):**



సమీకృత జిల్లా కలెక్టరేట్లోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బుధవారం తనిఖీ చేశారు. నెల వారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవీఎం గోడౌను తనిఖీ చేసి గోడౌన్ రూమ్ సీల్స్,సీసీ కెమెరాలు పనితీరుని పరిశీలించి తనిఖీ రిజిస్టర్లు సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్ట్ వారీగా చేస్తున్న డ్యూటీలో కచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రత సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ట్రైనింగ్ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ రాజు, డిటి అన్సారి, ఆర్అండ్‌బి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్రమ శిక్షణతో విద్యనభ్యసించాలి



**-ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**-సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి**

**-పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ**

**-డిఎస్పీ అరుణ్ కుమార్**

**చర్ల, ఆగస్టు 5 (ప్రభాతవార్త)**

క్రమశిక్షణతో విద్యను అభ్యశించి ఉన్నతస్థితికి చేరుకోవాలని ఉత్తమ ఫలితాలు సాధించి పుట్టిన ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు సాదించాలని డిఎస్పీ అరుణ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చైతన్యపరిచేలా సైబర్ నేరాలు మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ప్రిన్సిపాల్ నరేందర్ అధ్యక్షతన జరిగిన సదస్సు ఆయన మాట్లాడారు. సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీనంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని చెడు వ్యసనాలకు మరియు డ్రగ్స్ బానిస కాకుండా క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సిఐ రాజు వర్మ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు నడుచుకోవాల్సిన తీరు,క్రమశిక్షణతో జీవితంలో ఏ విధంగా ఎదగాలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం సురక్షక తిరంగా కార్యక్రమంలో భాగంగా ఏకలవ్య పాఠశాల సమీపంలోని నూతన నిర్మించిన లైబ్రరీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు మరియు విద్యార్థులకు రాత పరీక్షను సులభతరంగా రాసేందుకు వీలుగా ప్రత్యేక పుస్తకాలను పంపిణీ చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నర్సిరెడ్డి కేశవ్‌తో పాటు కళాశాల అధ్యాపక బృందం శెట్టి ప్రసాద్ వెంకన్ కారం కృష్ణమోహన్ వీరభద్రం అమృతరావు అడ్వకేట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కోనేరు యాదిలో సేవా కార్యక్రమాలు

**మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు కు ప్రముఖుల ఘన నివాళి**

**కొత్తగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి దివంగత కోనేరు నాగేశ్వరరావు 10వ వర్ధంతి కార్యక్రమాలు కొత్తగూడెంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దివంగత నేత కోనేరు నాగేశ్వరరావు సేవలను స్మరించుకుంటూ కొత్తగూడెంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దివంగత మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు కుమారులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), కోనేరు పూర్ణచంద్రరావు, ఇతర నాయకులు కలిసి కొత్తగూడెంలోని ఎన్టీఆర్ సర్కిల్ లోని కోనేరు నాగేశ్వరరావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం అనంతరం పెనుగడపలోని దివంగత నేత కోనేరు నాగేశ్వరరావు ఘాట్ వద్దకు కోనేరు కుటుంబ సభ్యులు, కోనేరు అభిమానులు వెళ్లి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు, కార్పొరేటర్లు రావి రాంబాబు, హరిహరన్ యాదవ్, హోలీ శ్రీను, ఏఐసీసీ సంవిధాన్ కమిటీ సభ్యులు ఏనుగుల అర్జున్‌రావు, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ ఆంతోటి పాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల వెంగళరావు, అభ్యుదయ కళా సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ మద్దెల శివకుమార్, కోనేరు కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సింగరేణి విద్యార్థినికి స్వర్ణం, రజతం

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లో ఆగస్టు 1, 2 తేదీల్లో నిర్వహించిన రెండవ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్-2026లో సింగరేణి కాలరీస్ ఉమెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థిని భూక్య శ్రీవిద్య విశేష ప్రతిభ కనబరిచింది. భారతదేశం తరపున పోటీల్లో పాల్గొన్న ఆమె కరాటే కాటా విభాగంలో స్వర్ణ పతకం, కరాటే కుమిటే విభాగంలో రజత పతకం సాధించి సింగరేణి సంస్థతో పాటు కళాశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ మేనేజర్ (పర్సనల్)/సెక్రటరీ జి. రాజేంద్ర ప్రసాద్, జాయింట్ సెక్రటరీ కరస్పాండెంట్ పి. కాంతారావు, కళాశాల ప్రిన్సిపాల్ టి. సంధ్యారాణి, పీఈటీ ఎ. లావణ్య విద్యార్థినిని అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, సింగరేణి సంస్థకు, కళాశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని సాధించిన విజయంపై కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఓవర్‌మ్యాన్ ప్రమోషన్ల కోసం జేఎంఈటీ ఉద్యోగుల ధర్నా

**కొత్తగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థలో జేఎంఈటీ 2016, 2017 బ్యాచ్ ఉద్యోగులకు ఓవర్‌మ్యాన్ (బి గ్రేడ్) ప్రమోషన్లు వెంటనే కల్పించాలని కోరుతూ బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట బాధిత ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ... అర్హత ఉన్నప్పటికీ ఎన్నో సంవత్సరాలుగా ప్రమోషన్లు పెండింగ్‌లో ఉండటంతో తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. జేఎంఈటీ 2016, 2017 బ్యాచ్ ఉద్యోగులకు వెంటనే ఓవర్‌మ్యాన్ ప్రమోషన్లు ఇవ్వడంతో పాటు ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఒకే నియామక నిబంధనలతో ఉద్యోగంలో చేరిన అందరికీ సమాన న్యాయం చేయాలని కోరారు. "ప్రమోషన్ మా హక్కు - వెంటనే అమలు చేయాలి", "జేఎంఈటీ 2016, 2017 బ్యాచ్‌కు న్యాయం చేయాలి", "ఆలస్యం ఇక చాలు - వెంటనే ఓవర్‌మ్యాన్ ప్రమోషన్ ఇవ్వాలి", "సమాన పనికి సమాన హోదా కల్పించాలి", "ఉద్యోగుల న్యాయమైన హక్కులను గౌరవించాలి" అంటూ నినాదాలు చేశారు. జేఎంఈటీ 2016 2017 బ్యాచ్ ఉద్యోగుల ఐక్యతతో తమ న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## ఓవర్‌మ్యాన్ ప్రమోషన్ల దీక్షకు టీబీజీకేఎస్ మద్దతు

**కొత్తగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌డేటెడ్ ఓవర్‌మ్యాన్ ప్రమోషన్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఆగస్టు 5, 6, 7 తేదీల్లో కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట నిర్వహిస్తున్న మూడు రోజుల నిరాహార దీక్షకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ సంఘీభావం తెలిపారు. కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు గడప రాజయ్య, కార్పొరేట్ ఉపాధ్యక్షుడు తుమ్మ శ్రీనివాస్ రావు, ఇల్లందు ఉపాధ్యక్షుడు జాఫర్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, మైనింగ్ స్టాఫ్ నాయకులు మహేందర్, సెంట్రల్ కమిటీ సభ్యులు కె. విజయ్ కుమార్, బోరింగ్ శంకర్, గిన్నారపు మహిదర్, పీవీకే పిట్ సెక్రటరీ నేమిల వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ గొకద నవీన్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రాజేష్ వినీత్, నాయకులు ఎన్. శంకర్, తిరుపతి, దేవ్ సింగ్ నాయక్, అమరేందర్, గనిపాక రమేష్ తదితరులు దీక్షకు మద్దతు తెలిపారు. యాజమాన్యానికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా, గుర్తింపు పొందిన యూనియన్ ద్వారా సమస్యను ప్రస్తావించినా పరిష్కారం లభించలేదని బాధిత ఉద్యోగులు తెలిపారు. బ్యాక్‌డేటెడ్ ఓవర్‌మ్యాన్ ప్రమోషన్లు అమలు అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. అన్ని ఏరియాల మైనింగ్ స్టాఫ్, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు దీక్షకు హాజరై మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సింగరేణి సమీక్ష

**కొత్తగూడెం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**



కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆగస్టు 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకల ఏర్పాట్లపై సింగరేణి జీఎం (పర్సనల్, వెల్ఫేర్, సీఎస్ఆర్ !! సెక్యూరిటీ) కే. అజయ్ కుమార్ బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలకు వచ్చే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థుల మార్చ్‌పాస్ట్, కవాతు వందనం, సాంస్కృతిక కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. అలాగే భద్రత, రవాణా, వైద్య, విద్యుత్, సివిల్, ఫారెస్ట్రీ తదితర విభాగాలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. హెడ్‌ఆఫీస్‌ను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కూడా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జీఎం ఎం. రామనాథం, జీఎం కే. రామమోహన్, సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి. రాజేంద్ర ప్రసాద్, డీజీఎం ఎం. ఉషా, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎం.డి. జాకీర్ హుస్సేన్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు

**ఆళ్లపల్లి 05 ఆగస్టు ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో మర్కోడు జీపి అంగన్వాడి2 కేంద్రంలో ఉపాధ్యాయురాల ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక సర్పంచ్ సుతారి రామాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన బిడ్డకు శ్రేయస్కరమని పుట్టిన బిడ్డకు వెంటనే పాలు ఇవ్వడం ప్రారంభించాలని బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని డబ్బా పాలకు దూరంగా ఉండటమే మేలు అని అన్నారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలు ఇవ్వాలని అలా రెండేళ్ల వరకు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు తాగితే బలంగా ఉంటారని కానీ కొంతమంది తల్లులు తల్లిపాలు ఇస్తే శరీరాకృతిలో తేడా వస్తుందని పుట్టిన బిడ్డకు డబ్బా పాలే పట్టిస్తున్నారని అందువలన బిడ్డ ఎదుగుదలలో తేడా కనపడుతుందని దీనివలన ఆరోగ్యానికి గురవుతారని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన పుట్టిన బిడ్డ తల్లి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంగన్వాడి ఉపాధ్యాయురాలు జయ శ్రీ, జయచిత్ర, కోటమ్మ, సుభద్ర, విజయ, శిరీష, లీలావతి, పద్మ, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై పోరాటాలే శరణ్యం

**దశల వారి పోరాటాలను విజయవంతం చేయండి**

**టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా రాంబాబు**

**ఆళ్లపల్లి 05 ఆగష్టు ప్రభాతవార్త:**



టి పి టి ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వివిధ పాఠశాలలో ప్రభుత్వం నమోదు కార్యక్రమం నిర్వహించి మండల అధ్యక్షులు బొజ్జ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు మాట్లాడుతూ యుయస్పీసి ఉపాధ్యాయ విద్యరంగా సమస్యలపై ప్రభుత్వం వైఫల్యం చూపెడుతుందని దశలవారీగా పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాటాల కమిటీ నిర్ణయించిందని ఉపాధ్యాయులు దశలవారీగా పోరాటాలను విజయవంతం చేయాలని ఆగస్టు 7న పాఠశాలలో నిరసనలు చేపట్టాలని 12, 13 తేదీలలో మండల కార్యాలయాల్లో మెమోరాండాలి ఇవ్వాలని 19న జిల్లా కేంద్రాలలో పిఆర్సీ ప్రకటించేదాకా ధర్నాలు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కావాలని 21 నుండి 26 వరకు రాష్ట్ర జిల్లా బృందాలు పర్యటన చేపట్టి జిల్లా కేంద్రాల్లో ప్రెస్ మీట్ లు ఇవ్వాలని 29న హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో మహాధర్నా చేపట్టాలని వారన్నారు. ఉపాధ్యాయులు ఇన్ని పోరాటాలు చేపట్టిన స్పందించకపోతే సెప్టెంబర్ నెలలో అసెంబ్లీ సమావేశాల సమయంలో అసెంబ్లీ ముట్టడికి సిద్ధం కావాలని అన్నారు. మా డిమాండ్ల కోసం దశల వారి పోరాటాలకు యుయస్ పి సి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయించిందని ఈ పోరాటాలకు అన్ని సంఘాలు అతీతంగా ఐక్యమత్యంతో పోరాటాలకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ములకపాడు గ్రామంలో పలు షాపులకు నోటీసులు

దుమ్ముగూడెం, ఆగస్టు 5 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని ములకపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ వర్షిక తులసమ్మ పలువురు పాలకవర్గ సభ్యులు ఆధ్వర్యంలో ములకపాడు గ్రామంలోని ఉన్న షాపులకు బుధవారం నోటీసులను జారీ చేశారు. ములకపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ పాలకవర్గ సిబ్బంది గ్రామంలో తిరిగి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా పలు షాపుల యజమానులకు నోటీసులు జారీచేసి వ్యర్థ పదార్థాలను ఎక్కడబడితే అక్కడ వేయవద్దని షాపుల చుట్టూ పరిసరాల పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పంచాయతీ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు చేపడుతామని వారు హెచ్చరించారు.

## దుమ్ముగూడెం మండలంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

దుమ్ముగూడెం, ఆగస్టు 5 (ప్రభాతవార్త):

దుమ్ముగూడెం ఐసిడిఎస్ పర్యవేక్షణలో పెదనలబెల్లి అంగన్వాడి



ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలకు, గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుశీల, పెద్దనల్లబెల్లి సర్పంచ్ మడకం సారక్క పాల్గొని మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రంలో పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని వీటిని తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న గుడ్లు, పాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఊటుకూరు గజలక్షి ్మ, యమున, జానకమ్మ, ముత్యాలక్క ,విజయశ్రీ, పలువురు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.అలాగే పైడిగూడెం గ్రామంలో నున్న రాజు గుంపు అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు అందించాలని అవి బిడ్డ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని సూపర్వైజర్ సుశీల తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటేష్ ,అంగన్వాడీ టీచర్ కనితి పద్మ, బుద్ధుల కనకమ్మ, పలువురు తల్లులు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## సైబర్‌క్రైమ్ పై కళాశాల విద్యార్థులకు అవగాహన

దుమ్ముగూడెం, ఆగస్టు 5 (ప్రభాతవార్త):




ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెం నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం ఎస్ ఐ శ్యాంప్రసాద్ సైబర్ క్రైమ్ పై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, ఆన్లైన్ గేమింగ్ గురించి అవగాహన కల్పించారు. అకౌంట్లో నుండి డబ్బులు పోతే 1930కు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాల గురించి వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యలో రాణించి తమ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెల్లి క్యాన్సర్‌తో మృతి

### అన్న రైల్వే ప్రమాదంలో మృత్యువుతో పోరాటం

### రాఖీ పౌర్ణమి ముందు సత్తిరెడ్డి ఇంట్లో విషాదఛాయలు

చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ మండల కేంద్రంలోని హృదయ విధారకమైన ఘటన చోటు చేస్తుకున్నది ..మరి కొద్ది రోజుల్లో రాఖీ కట్టే అందుకు చెల్లి వస్తుందన్న గంపెడ ఆశతో ఎదురు చూస్తున్న అన్నకు క్యాన్సర్ రూపంలో చెల్లె మృత్యు ఒడిలోకి స్వాగతం పలికిన ఘటన మండల కేంద్రంలోని ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది వివరాల్లోనికి వెళ్తే చంద్రుగొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిమరకాల సత్తిరెడ్డి అనే ఆటో డ్రైవర్ గ్రామంలోని ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోసించుకుంటున్న క్రమంలో తన తోబుట్టువైన దాసరి కళావతి గత మూడు నెలల నుండి క్యాన్సర్ సోకి మెట్టినిల్లు అయినా బూర్గంపాడు నుండి పుట్టింటికి చంద్రుగొండ అన్న సత్తిరెడ్డి నీ ఆశ్రయించింది







అన్న దగ్గరే ఉంటూ మందులు వాడుతూఅన్న వద్ద ఉంటున్న కళావతి క్యాన్సర్ ముదిరి తీవ్ర అనారోగ్యానికి గురై మంచానికే పరిమితం కాగా చెల్లి అనారోగ్యం పరిస్థితిని చూసిన సత్తిరెడ్డి కళ్ళముందే తోబుట్టువుని కాపాడుకోలేక మృత్యువుతో పోరాడుతున్న చెల్లెని చూసిన సత్తిరెడ్డి తీవ్ర మనోవేదనకి గురైనాడు అందుకు తోడుగా ఆర్థిక బాధలు తోడు కావడంతో కాస్తంత మద్యానికి బానిసై ఉన్నట్లు తెలుస్తుంది చెల్లెకిమెరుగైన వైద్యం చేయించలే ఇటు ఆర్థిక ఇబ్బందులతో సోమవారం అర్ధరాత్రి ఇంట్లో కుటుంబ కలహాల మరియు మద్యం మత్తు నేపథ్యంలో ప్రక్కనే ఉన్న రైల్వే ట్రాక్ పై పడుకోవడం ఆ సమయంలోకొత్తగూడెం నుండి సత్తుపల్లి వేలుతున్న గూడ్స్ ట్రైన్ ఢీకొనడంతో సత్తిరెడ్డి కుడి చెయ్యి భుజం వరకు తెగిపోయింది దీంతో రైల్వే అధికారులు 108 సమాచారం ఇవ్వడంతో అప్పటికే తెగిపోయిన చెయ్యి నీ పట్టాల పక్కనే వదిలేసి సత్తిరెడ్డి నడుచుకుంటూ ఇంటి పక్కనే ఉన్న చెరువు కట్ట వద్ద పడిపోవడంతో కుటుంబ సభ్యులు గమనించి 108 ద్వారా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించినారు. వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చెయ్యి తెగిపోవడంతో పాటు తలకి బలమైన గాయాలు కావడంతో డాక్టర్లు శాస్త్ర చికిత్సలు చేస్తున్నారుసత్తిరెడ్డి మృత్యువుతో పోరాడుతున్న క్రమంలో మంగళవారం చెల్లి క్యాన్సర్ తో మృత్యువుతో పోరాడి.... పోరాడి.... మృత్యు ఒడిలోనికి చేరుతున్న చెల్లి కళావతి మరో కొద్ది రోజుల్లో రాఖి కడుతుందన్న ఆశతో ఎదురుచూస్తున్న సత్తిరెడ్డికి చివరకు రాఖీ కట్టకుండానే కళావతి కన్నుమూయడం అక్కడున్న అందరిని కంటతడి పెట్టించింది ఇలాంటి హృదయ విధారకమైన ఘటన చూసిన సంబంధిత అధికారులు కానీ ప్రభుత్వం ఆదుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ఆ కుటుంబాన్ని ఆదుకుంటారు అని ఆశిద్దాం.

## గ్రాడ్యుయేట్, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై ఇంచార్జ్ మంత్రి చర్చలు

ఖమ్మం ఆగస్టు 5, ప్రభాత వార్త :



ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులతో సమావేశంఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులతో బుధవారం హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, మట్టా రాగమయిదయానంద్, ఖమ్మం డీసీసీ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.సమావేశంలో త్వరలో ఖాళీ కానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై విస్తృతంగా చర్చించారు.పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ్ మంత్రులు సంబంధిత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరిస్తున్న నేపథ్యంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశావహుల వివరాలు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన పేర్లను పీసీసీకి పంపించాలని సమావేశంలో నిర్ణయించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆశావహుల వివరాలు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన వారి వివరాలను పీసీసీకి పంపాలని నిర్ణయం

## ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను పునరుద్ధరించాలి

తిరుమలయపాలెం ప్రభాతవార్త న్యూస్ ఆగస్టు 5.

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్ విద్య ప్రతి విద్యార్థికి ప్రాథమిక హక్కుగా మారిందన్నారు. అయితే 2008-09 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలకు అందించిన కంప్యూటర్లు ప్రస్తుతం పూర్తిగా పాడై ఉపయోగించలేని స్థితికి చేరుకున్నాయని, దీంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను పునరుద్ధరించాలని, పాడైపోయిన కంప్యూటర్లను మరమ్మతు చేస్తారా లేదా కొత్త కంప్యూటర్లను అందించాలని, ప్రతి పాఠశాలలో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని, కంప్యూటర్ పాఠాలు బోధించేందుకు శాశ్వత కంప్యూటర్ ఉపాధ్యాయులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యలో సమాన అవకాశాలు కల్పించాలి.ప్రభుత్వం వెంటనే ఈ డిమాండ్లను అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని బీఎస్ఎఫ్ఐ హెచ్చరించింది. బీఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చిలుముల అజయ్, బీఎస్ఎఫ్ఐ మహిళా కన్వీనర్ మరికంటి స్పందన, షేక్ నాగులు పాషా, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు,నియామకాలు,సామాజిక న్యాయం దిశగా ఉద్యమించాలి

### టీజేఎస్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్ వెల్లడి

నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియమాకాలు, సామాజిక న్యాయం దిశగా ఉద్యమించాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్ వెల్లడించారు. టీజేఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన మాదాసు శ్రీనివాసరావు బుధవారం హైద్రాబాద్ లో తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించినందుకు మాదాసు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో టీజేఎస్ పార్టీని బలోపేతం చేయాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతం బూత్ కమిటీ నుంచి మండలం, పట్టణాలలో అన్ని కమిటీలు పూర్తి చేయాలని ఆయన అన్నారు. సామాజిక న్యాయం దిశగా జనసమితి జెండా కింద ప్రజలను ఏకం చేయాలని ఆయన చెప్పారు. టీజేఎస్ పార్టీని క్షేత్ర స్థాయిలో తిరుగులేని శక్తి గా నిలపాలని ఆయన సూచించారు. జిల్లాలో పార్టీని బహుజన ప్రజా ఉద్యమాల వేదికగా తీర్చిదిద్దటానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని నూతన అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు కోరారు. టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్ ,గోపగాని శంకరరావు, మేకపోతుల నర్సయ్య, జిల్లా నాయకులు మందడి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, వెంకట్రావ్ పాల్గొన్నారు.

## లెప్రసీ నోడల్ ఆఫీసర్స్ తో నెలవారి రివ్యూ మీటింగ్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:



జిల్లాలోని లెప్రసీ నోడల్ పర్సన్స్ తో మంత్లీ రివ్యూ మీటింగ్ డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐడిఓసి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ... జిల్లాలో కుష్టు అనుమానిత కేసులను త్వరితగతిన దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షకై పంపించినట్లయితే వ్యాధిని వ్యాపింపకుండా నివారించవచ్చును అని చెప్పారు. వ్యాధిగ్రస్తులను గుర్తించిన వెంటనే మందులు ఇచ్చినట్లయితే అంగవైకల్యం బారిన పడకుండా కాపాడవచ్చునని తెలియజేశారు మరియు నోడల్ పర్సన్స్ ప్రతి నెల మీటింగ్ కు సమయపాలన పాటిస్తూ అదేవిధంగా తగినటువంటి మంత్లీ రిపోర్ట్స్ తీసుకురావాలని సూచించడం జరిగింది. జీరో లెప్రసీకేస్లెస్ ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కొత్త కేసులను పెంచాలని సూచించడం జరిగింది. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దినేష్, ఫిజియోథెరపిస్టు బద్రు, అసిస్టెంట్ జానకి, రెహమాన్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వచ్చిన నోడల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు

## శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాల ముందు బస్సులు ఆపాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాలలో విద్య అభ్యసించుటకు ప్రతిరోజు ఆర్టీసీ బస్సు ద్వారా విద్యార్థినీ, విద్యార్థులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. నిత్యం సుమారు 50 నుండి 100 మంది విద్యార్థి, విద్యార్థినీలు బస్సు ప్రయాణం చేస్తున్నారు. ఈ క్రమంలో కొత్తగూడెం పట్టణ చివరన ఉన్న శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాల ముందు బస్ స్టాప్ ఉన్నప్పటికీ అక్కడ బస్సు ఆపకుండా పాల కేంద్రం వద్ద ఆపుతున్నారు. పాల కేంద్రం వద్ద నుండి కళాశాలకు విద్యార్థి, విద్యార్థినిలు కొంత దూరం నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివలన విద్యార్థి, విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కావున బస్సును కళాశాలమందు ఆపాలని కళాశాల విద్యార్థులుగా, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గంగా డిమాండ్ చేసారు. ఈమేరకు కొత్తగూడెం డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్. గణేష్. భాను ప్రసాద్. జస్వంత్. సాత్విక్. సాయి శివ. సాకేత్. వికాస్. శ్రావణ్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత 4 వీలర్ సర్వీస్ టెక్నీషియన్ శిక్షణ

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష ్యంతో వీవీసి మోటార్స్ ఆధ్వర్యంలోని వీ2సీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో ఉచిత 4 వీలర్ సర్వీస్ టెక్నీషియన్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 18 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువకులు అర్హులు. ఆగస్టు 10 నుంచి ప్రారంభమయ్యే ఈ శిక్షణ 30 రోజుల పాటు పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్‌తో పాటు 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. మొత్తం 30 మంది అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయనున్నందున ఆసక్తి గల వారు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8885352258 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 5:

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు తప్పవని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా రమేష్ అన్నారు. సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో యాసా నరేష్ అధ్యక్షతన బుధవారం జూలూరుపాడులో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజా సంపదను దోచుకుంటున్న మోడీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థల ప్రయోజనం కోసం



29 కార్మిక చట్టాలను మార్చిందన్నారు. కార్మిక చట్టాలను మార్చడం వల్ల ఎనిమిది గంటల పని హక్కు, ఉద్యోగ భద్రత, కనీస వేతన చట్టం, సంఘం పెట్టుకునే హక్కులను హరిస్తుందని విమర్శించారు. అదేవిధంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని రైతులు కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర చట్టం చేయడం లేదని అన్నారు. దేశంలో రైతాంగానికి నష్టం కలిగించే విధంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నారని తెలిపారు. పత్తి, మొక్కజొన్న, పాడి ఉత్పత్తులు, కోడి కాళ్ళను దిగుమతి చేసుకోవడానికి జరిగిన ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి గ్రామీణ పేదలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీజీరామ్జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతన విత్తన చట్టం, నూతన విద్యుత్ చట్టాలను తెచ్చి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగష్టు 10వ తేదీన క్విట్ ఇండియా స్ఫూర్తితో తలపెట్టిన జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పద్దం సుగుణ, రాచబంటి కోటేశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీ, సీఐటీయూ మండల కన్వీనర్ బోడ అభిమిత్ర, రైతు సంఘం మండల నాయకులు మాలోత్ రాములు, బానోతు ఈశ్వర్, ధారావత్ రమేష్, గార్లపాటి వెంకటి, ఇల్లంగి సీతారాములు, బానోతు రూపా తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొనుగోళ్లకు కొత్తగా "ఎఫ్ఎఫ్ఎస్" యాప్

**అన్ని రకాల ఎరువులు కొత్త యాప్ ద్వారానే**

**పాత యూరియా బుకింగ్ యాప్ వాడరాదు**

**రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

**పట్టాదార్ పాసుబుక్, ఆధార్ కి మొబైల్ నెంబర్ లింక్ చేసుకోవాలి**

**మండల వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 5:

వ్యవసాయ రంగంలో పారదర్శకతను పెంపొందించడం, ఎరువుల పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష ్యంగా భారత ప్రభుత్వం " ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ " ( ఎఫ్ఎఫ్ఎస్ ) యాప్‌ను కొత్తగా ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా రూపొందించిన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ఆగష్టు 6, 2026 నుంచి అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియా, డీఏపీ, ఎస్ఎస్‌పీ, ఎంఒపీ, కాంప్లెక్స్ ఎరువుల కొనుగోలు ఇక ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారానే జరుగుతుందని, యాప్ ద్వారా రైతులు సులభంగా, వేగంగా ఎరువులను కొనుగోలు చేసే అవకాశం కల్పించబడిందని తెలిపారు. ఈ విధానంలో రైతులు ముందుగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఫార్మర్ ఐడి లేని రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌ను ఓటీపీ ద్వారా ధృవీకరించడంతో, రైతుల భూమి వివరాలు, పంట వివరాలు మరియు అవసరమైన ఎరువుల వివరాలు సిస్టంలో నమోదు చేయబడతాయని తెలిపారు. ఎరువుల కొనుగోలు ప్రక్రియలో రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత డీలర్ యాప్‌లో క్యూఆర్ కోడ్ లేదా టోకెన్‌ను సృష్టిస్తారని, రైతు ఓటీపీ లేదా మొబైల్ ధృవీకరణ అనంతరం మాత్రమే ఎరువులు పంపిణీ చేయబడతాయని తెలిపారు.



ఈ విధానం ద్వారా ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత, అర్హులైన రైతులకు మాత్రమే ఎరువుల సరఫరా, నకిలీ లావాదేవీలకు అడ్డుకట్ట, వేగవంతమైన, సులభమైన కొనుగోలు ప్రక్రియ, ప్రభుత్వ సబ్సిడీ ఎరువుల పంపిణీలో సమర్థవంతమైన నిర్వహణ వంటి ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులు ఆలస్యం చేయకుండా తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి ( ఏఈఓ)ని సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవాలని, తద్వారా పంటల సాగుకు అవసరమైన ఎరువులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పొందవచ్చని తెలిపారు. ఇప్పటివరకు వాడిన పాత యూరియా బుకింగ్ యాప్ వాడవద్దని కోరారు. రైతులందరూ ఎఫ్ఎఫ్ఎస్ కొత్త యాప్ విధానాన్ని వినియోగించుకొని, అవసరమైన ఎరువులను సకాలంలో పొందాలని ఆయన కోరారు.

# ఆశ్రమ పాఠశాలలు తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్ చందన

పాల్వంచ, ఆగస్టు 5 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రూరల్ మండలంలోని ఉల్వనూరు ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లను భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్ చందన సాధారణ తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాల్వంచ ఏటీడీఓ చంద్రమోహన్ ఆమె వెంట పాల్గొన్నారు. సందర్శనలో భాగంగా తరగతి గదులు, గ్రంథాలయం, క్రీడా విభాగం, కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఏర్పాటు





చేసిన డిజిటల్ తరగతి గదులను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన విధానాన్ని కూడా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ... వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పదో తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠ్యాంశాలను బోధించేటప్పుడు బోధన సామగ్రిని వినియోగించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల ఆవరణలో నాటిన ఆక్సిజన్‌తో పాటు ఇతర మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏ టి డి ఓ చంద్రమోహన్, పాఠశాల హెచ్ఎం ఎన్. చందు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాల్గొన్నారు.